# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 14 డిసెంబర్ 2023 16 పేజీలు


## గుర్తింపు సంఘం ఎన్నికల ఏర్పాట్లపై జీఎంల సమీక్ష



16లో...



2 లో..

హామీ అమలుకై చర్యలు

కార్యాచరణపై దృష్టి సారించిన అధికారులు



# బెల్టుషాపులకు చెక్ పెట్టనున్న ప్రభుత్వం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** గ్రామాలు, పట్టణాల్లో బెల్టుషాపులు పెద్ద సంఖ్యలో నిర్వహిస్తున్నారు. కొన్నేళ్లుగా ఈ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి ఆదాయ మార్గాలను కల్పిస్తున్నప్పటికీ కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టుషాపులకు చెక్ పెట్టే దిశగా పావులు కదుపుతుంది. సంబంధిత శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో బెల్టుషాపులను బంద్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆ దిశగా అధికారులు దృష్టిసారించి కార్యాచరణను రూపొందిస్తున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే బెల్టుషాపులను రద్దు చేస్తామని పేర్కొంది.

### ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు

# బ్యాంకర్లు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



2లో..

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పిఎం జిపివై రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి ఋణ లక్ష్య పురోగతిపై డిసిసి, డిఎల్ఆర్సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.



16లో..

# దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలు

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** సమాజంలో దివ్యాంగులు సాధారణ పౌరులతో సమానంగా అన్ని రంగాల్లో బాగా రాణిస్తు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా

# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఓటరు జాబితా రూపొందించుటపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



2లో..

# బెల్టుషాపులకు చెక్ పెట్టనున్న ప్రభుత్వం

**మొదటి పేజి తురువాయి..**

అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన మాటను నిలుపుకునేందుకు గాను బెల్టుషాపుల మూసివేతపై ముఖ్యమంత్రి దృష్టిసారించారు. ఈ క్రమంలోనే ఒక్కొక్క హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనలో దూకుడు పెంచింది. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను అమలు చేయకపోతే ప్రజల ను ండి వ్యతిరేకత వస్తుందేమోననే ఉద్దేశ్యంతో ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుంది. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఒక్కొక్క గ్రామంలో తక్కువలో తక్కువగా ఐదు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. కొని ్న గ్రామాల్లో 10 వరకు బెల్టు షాపులు ఉన్నాయి. రాష్ట్రంలో వేల సంఖ్యలో బెల్టుషాపులు ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంటుంది. గ్రామపంచాయితీలకు అనుబంధ గ్రామాల్లో సైతం బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. ఈ షాపులతో పలు సమస్యలు ఉత్పన్నమవుతుండడంతో ప్రభుత్వం క్లోజ్ చేసే దిశగా కసరత్తు చేస్తుంది. ఎక్సైజ్ శాఖకు ప్రభుత్వానికి సంవత్సరానికి సుమారుగా కోట్లల్లో ఆదాయం వస్తుంది. వీటిని మూసివేస్తే ఆదాయం తగ్గే అవకాశం ఉన్నప్పటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు బెల్టు షాపులను రద్దు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలుకు కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణతో మందుల బాబులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ మద్యానికి బానిసలయ్యే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో పలు కుటుంబాల్లో సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. అంతే కాకుండా గ్రామాల్లో గొడవలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుత ం ప్రతి మండల కేంద్రంలో రెండు నుండి మూడు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రాల నుండే మద్యాన్ని తీసుకుపోయే అవకాశం ఉన్నందున గ్రామాల్లో బెల్టుషాపులు ఎందుకని ప్రభుత్వం భావిస్తుంది. ఈ షాపుల నిర్వహణతో గ్రామాల్లో కొంత మందికి ఉపాధి దొరుకుతున్నప్పటికీ నిబంధనలకు వ్యతిరేకమని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించే వారు మండల కేంద్రాల్లోని మద్యం షాపుల నుండి కొనుగోలు చేసుకుని వెళ్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం బెల్టుషాపులను రద్దు చేసే విషయంలో గట్టి పట్టుదలతో ఉంది. బెల్టుషాపుల పేరుతో గ్రామాల్లో సిట్టింగ్‌లు కూడా ఏర్పాటు చేస్తుండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మద్యం విపరీతమైన అమ్మకాలతో కల్లు గీత వృత్తి ఆదరణ కోల్పోతుంది. గీత కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే చాలా చోట్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోయిన దాఖలాలు ఉన్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కొందరు గీత కార్మికులు కల్లు గీత వృత్తినే నిలిపివేశారు. ఒకప్పుడు కల్లు గీత వృత్తికి ఎంతో ఆదరణ ఉండేది. రాను రాను తగ్గిపోతుండడంతో గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పట్టణాలకే పరిమితమైన మద్యం దుకాణాలు ప్రస్తుతం మండల కేంద్రాలకు విస్తరించడం, ఆ తరువాత గ్రామాల్లో బెల్టు షాపులు వెలవడం, మద్యానికి బానిసలయ్యే వారి సంఖ్య పెరగడం, సమస్యలు ఉత్పన్నం కావడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం గ్రామాల్లో బెల్టుషాపుల రద్దే లక్ష్యంగా నిర్ణయించింది. ఇక మద్యం దుకాణాలు మండల కేంద్రాలు, పట్టణాలు, నగరాలకే పరిమితం కానున్నాయి. రెండు, మూడు రోజుల్లో బెల్టుషాపుల బంద్ విషయంలో కార్యాచరణ ప్రకటించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు.

# పొన్నంకు ఘన స్వాగతం

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం**

**రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్**





**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటుయైన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా కరీంనగర్ జిల్లాకు వచ్చిన పొన్నం ప్రభాకర్‌కు ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి పొన్నంతో పాటుగా ఎమ్మెల్యేలు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంల్లి సత్యనారాయణ,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కూడ ఉన్నారు. రాజీవ్ రహదారిపై గుండ్లపల్లి,రే ణికుంట,కొత్తపల్లి, నుస్తులాపూర్,రామకృష్ణ కాలనీ,ఆర్డీఓ కార్యాలయం, ఎల్ యం డీ లోని అమరవీరుల స్తూపంవద్ద కాంగ్రెస్ నాయకులు,అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.తిమ్మాపూర్‌లోని ఆర్డీఓ కార్యాలయం వద్ద డిటీసీ చంద్రశేఖర్‌గౌడ్,ఎంవిఐలు సిబ్బంది శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అలుగనూర్ చౌరస్తాలో క్రేను సహాయంతో గజ మాలలు వేసి స్వాగతం పలికారు.మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేస్తూ,టపాసులు కాల్చుతూ మంత్రి పొన్నం కు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాల్వ మల్లేశం,గోపు మల్లారెడ్డి,మాచర్ల అంజయ్య గౌడ్,దన్నమనేని సురేందర్ రావు,యంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి,ఎల్వపల్లి సంపత్,మామిడి అనిల్,చింతల లక్ష్మారెడ్డి,బండారి రమేష్,అనోహర్ తొర్తి అరవింద్,ఎస్ ఎల్ గౌడ్,పోలు రాము,సింగిరెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపుకు కృషి చేస్తా...

రానున్న పార్లమెంట్ ,స్తానిక సంస్దల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ కి విచ్చేసిన సందర్బంగా ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మేడిపల్లి సత్యంలో కలిసి విలేకరులతో మాట్లాడారు.జిల్లాలో అన్ని పార్లమెంట్ స్దానాలు గెలువటానకి కృషి చేస్తాఅన్నారు.గతంలో నియంతృత్వ ప్రభుత్వం ఉండేదని,ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చిందని అన్నారు.ప్రజల సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తానని తెలిపారు.ప్రజలు నియంత్రుత్వ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వానికి స్వాగతం పలికారన్నారు.ఇది ఏ ఒక్కరి గెలుపు కాదని మన అందరి గెలుపు అన్నారు.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి





**మొదటి పేజి తురువాయి..**

బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పిఎం జిపివై రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి ఋణ లక్ష్య పురోగతిపై డిసిసి, డిఎల్ఆర్‌సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశంపై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను పంట రుణాలకు జమ చేసుకోవడానికి వీలు లేదని, సదరు నియమాలను బ్యాంకర్లు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ నెల వరకు రూ.5648.12 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ.2233.69 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ.1212.49 కోట్లు, విద్యా రుణాలకు రూ.8.78 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.145.96 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.386.69 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ.1660.51 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 75.49 శాతం పూర్తయిందని, పెండింగ్‌లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీపై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని, జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. విశ్వభారత్ సంకల్ప యాత్ర(విబిఎస్‌వై)లో భాగంగా మన కరీంనగర్ జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో అన్ని బ్యాంకు శాఖలు ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్(పీఎంఈజీపీ), ప్రధానమంత్రి జీవనజ్యోతి(పిఎంజిజిబివై), ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన(పిఎం ఎస్‌బివై), అటల్ పెన్షన్ యోజన(ఎపివై), పిఎం స్వానిధి, ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజస్ స్కీమ్(పిఎం ఎఫ్ఎంఈ), విశ్వకర్మ యోజన మొదలగు పథకాలపై అవగాహన సమావేశాలను నిర్వహించాలని, అర్హులైన వ్యక్తులను పథకాలలో నమోదు చేయాలని బ్యాంకర్లను కోరారు. అనంతరం నాబార్డ్‌కు సంబంధించిన 2024-25 జిల్లా ప్రొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, జిఎం ఇండస్ట్రీ నవీన్, డిఆర్డిఓ శ్రీలత, ఎల్డిఎం ఆంజనేయులు, ఆర్‌బిఐ అధికారి సాయితేజ, ఎజిఎం నాబార్డ్ ప్రకాశ్, ఎస్బిఐ ఎజిఎం రవి శంకర్, యూబిఓ సిఎం కలీమ్, టీజీబీ ఎజిఎం ప్రభుదాస్, కెడిసిసి సీఈఓ సత్యనారాయణ, అన్ని బ్యాంకుల కంట్రోలర్‌లు, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా

# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

**మొదటి పేజి తురువాయి..**

ఓటరు జాబితా రూపొందించుటపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా, పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ 2024లో భాగంగా జనవరి 6, 2024న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామని, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై అభ్యంతరాలను, నూతన ఓటరు దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటరు క్లైయిమ్స్‌ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా ప్రచూరిస్తామని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలక పాత్ర పోషిస్తుందని, అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశిభూషణ్, భాజాపా పార్టీ ప్రతినిధి పొలసాని సంపత్ రావు, బిఎస్‌పి పార్టీ ప్రతినిధి ఆర్.శారద, తేదెపా ప్రతినిధి అక్కపాక తిరుపతి, బిఆర్ఎస్ ప్రతినిధి ఉప్పు రాజ్‌కుమార్, సిపిఎం ప్రతినిధిసీపల్లి రవీందర్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## మృతుడికి నివాళులర్పించిన దివ్యాంగ సంఘం

**పాలకుర్తి, డిసెంబరు 13 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికిచెందిన మద్దికుంట్ల చంద్రయ్య మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలలతో దయన్న దివ్యాంగుల సేవాసమితి జనగామ జిల్లా కమిటీ నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో దయన్న దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రావుల సత్యనారాయణ, జిల్లా నాయకుడు దిండిగాల వెంకన్న, నియోజకవర్గ అధ్యక్షుడు షీల అంజయ్య, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, మండల అధనయక్షుడు మద్దికుంట్ల స్వామి, ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజుల మధు, సోషల్‌మీడియా ఇన్‌చార్జి జిలుకర శ్రీనివాస్, నాయకులు గాదరి శోభ, శివరాత్రి వెంకటేష్, స్వర్ణ, భీరెల్లి నర్సయ్య, కొంగరి భిక్షపతి, పి.రిషికుమార్, పులుగుజ్జ సుధాకర్, కవిత, ఎడమ శివరామకృష్ణ వర్మ, షేక్ మౌలాభి, వీహెచ్‌పీఎస్ నాయకులు గాదరి యాదయ్య, బొంకూరి ఉప్పలయ్య పాల్గొన్నారు.

# సింగరేణి గుర్తింపు సంఘంగా ఐఎన్‌టియుసిని గెలిపించండి

**- ఐఎన్‌టియుసిలో వివిధ యూనియన్ల నుంచి భారీగా చేరికలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటు వేసి ఐఎన్‌టియుసిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు నర్సింహ రెడ్డి, ధర్మపురిలు కోరారు. సింగరేణి ఆర్జీ 1 యూనియన్ అధ్యక్షులు సదానందం అధ్యక్షతన జిడికె 2ఎ, ఏరియా వర్క్ షాప్‌లలో బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా 2ఎ నుంచి 30 మంది, వర్క్‌షాప్ నుంచి 20 మంది కార్మికులు ఐఎన్‌టియుసిలో చేరగా, వారికి యూనియన్ నాయకులు కండు వాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఇంటి కల కార్మికులకు నెరవేర్చాలన్న, పెర్క్స్ మీద ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయాలన్న, కొత్త బొగ్గు గనులు ప్రారంభించి, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఐఎన్‌టియుసితోనే సాధ్యమని, ఈసారి జరిగే ఎన్నికల్లో భారీ 2మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. 2ఎ కార్యదర్శి సదానందం, వర్క్‌షాప్ కార్యదర్శి పర్వేష్‌ఉద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో నాయకులు వికాస్ కుమార్ యాదవ్, దేవులపల్లి రాజేందర్, ఆరెపల్లి శ్రీనివాస్, బత్తుల పోచయ్య, మల్లికార్జున్, పోలు మహేష్‌బాబు, అన్వేష్, గుండేటి శ్రీనివాస్, నీరటి సాగర్, జగన్మోహన్, నాగరాజు, ఏదులాపురం శ్రీనివాస్, పోతరవేణి సమ్మయ్య, కొండా శ్రీనివాస్, అల్లావుద్దీన్, రాజయ్య, లక్ష్మారెడ్డి, కుమారస్వామి, నయీం, జనగామ రాజేశం, అశోక్ చక్రవర్తి, ప్రవీణ్, కాసు శ్రీకాంత్, మంతిని మల్లయ్య, తిరుపతి తదితరులున్నారు.

# కాగడా గుర్తుకు ఓటు వేసి బిఎంఎస్‌ను గెలిపించండి

**- బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సంస్థ పరిరణకై, కార్మికుల సంక్షేమంకు నిరంతరం పాటు పడుతున్న బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడా గుర్తుపై ఓటు వేసి గుర్తింపు సంఘంగా గెలిపించాలని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కార్మికు లను కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె సిఎస్‌పి 1 వద్ద బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తమ సంఘంను గుర్తింపు సంఘగ గెలిపిస్తే కార్మికుల ఆదాయ పన్ను రియంబర్స్‌మెంట్ చేయిస్తామని, కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు ఇప్పిస్తామని, నూతన బొగ్గు గనులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సింగరేణిలో కల్పిస్తామని, కాంట్రాక్టు కార్మికులకు హైప వర్ వేతనాలు అమలు చేస్తామని, కార్మికుల మారు పేర్ల మార్పిడి సమస్యను పరిష్కరి స్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదాసు రవీందర్, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, పల్లె రవీందర్, పెంచాల వెంకటస్వామి, తాట్ల లక్ష్మయ్య, యాదగిరి నరేష్, రాపోలు వజ్రవేణు, సంగాని సాంబయ్య, కృష్ణమూర్తి తదితరులున్నారు.

## బిరుదు నివాసంలో విజ్జన్న ఆత్మీయ సమ్మేళనం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణా రావు బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, మాజీ సర్పంచ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు కందుకూరి ప్రకాష్ నివాసాల్లో ఎమ్మెల్యే విజన్న ముఖ్య అతిథిగా హాజరై పాల్గొనగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విజ్జన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజ్జన్నను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ నా గెలుపునకు కృషి చేసిన ప్రతీ నాయకుడు, కార్యకర్తకు అండగా ఉంటానని, నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమయంలోనైనా తనకు నేరుగా ఫోన్ చేసి తమ సమస్యలను చెప్పుకోవచ్చని, ఆ విధంగా తాను కూడా ప్రజలకు సేవలు అందిస్తానని ఎమ్మెల్యే విజ్జన్న నియోజక వర్గ ప్రజలకు సూచించారు. పట్టణంలో ఎమ్మెల్యే విజ్జన్నను కలిసేందుకు పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు, వ్యాపారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వివిధ డిపార్ట్‌మెంట్‌లకు చెందిన అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజ్జన్నను ఘనంగా సన్మానించారు.

## మానస ఎక్సైన్స్‌లో సైన్స్ ఫెయిర్ మేనియా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జిల్లా కేంద్రంలోని మానస ఎక్లైన్స్‌లో బుధవారం రోజున 6,7,8వ తరగ తులకు చెందిన విద్యా ర్థులచే దాదాపు 505 రకాల ఎగ్జిబి ట్స్‌చే ఘనంగా సైన్స్ ఫ్యూజన్ ఫిస్టా డిసెంబర్ 2023 పేరుతో నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జి.గాయత్రి,ఎన్‌సిఎస్‌ఈ అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం.రాజశేఖర్ పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం వలన విద్యార్థులలో దాగివున్న అంతర్గత సృజనాత్మకతను, హేతుబద్ధ ఆలోచనలను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని అలాగే దైనందిన జీవితంలో విజ్ఞాన శాస్త్రంకు గల ప్రాముఖ్యతను తెలుసుకుంటారు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులచే సూక్ష్మనీటి పారుదల,మానవ పరిణామం, ఆయుర్వేద ప్రాముఖ్యత,సూర్య చంద్ర గ్రహణాలు అపోహలు, నిజాలు,కాలాలు వాటి ప్రాముఖ్యత,పాస్కల్స్ సూత్రం దాని అనువ ర్తనాలు,న్యూటన్ సూత్రం యొక్క ఉపయోగాలు మొదలగు వాటిపై తయారు చేయబడి ప్రదర్శించిన కృత్యాలు అతిథులను ఎంతగానో ఆకర్షిం చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు,డైరెక్టర్లు శ్రీధర్ రావు,హరిచరణ్‌రావు, మౌనికరావు, సుమన్‌రావు,ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు,విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు పాల్గొనడం అలాగే తల్లిదండ్రులచే ఓటింగ్ నిర్వహించి ఉత్తమ ఎగ్జిబిట్స్‌ని ఎంపిక చేసి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.

# నేరాలు-దారుణాలు

## 40 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని బుడిజంగాల కాలనీలో బుధవారం తెల్లవారుజామున ఊబిది నరేష్, కడమంచి యాదగిరి, కడమంచి అశోక్, కడమంచి అనిల్ ఇండ్లలో పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో 40 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని తహశీల్దార్ తిరుమల రావు ఆదేశానుసారం స్థానిక రేషన్ డీలర్ కు అప్పగించారు. దీనిపై పౌరసరఫరాల ఉప తహశీల్దార్ తిరుమల రావు సమాచారం అందించగా ఆయన ఆదేశానుసారం పౌరసరఫరాల శాఖ రెవెన్యూ పరిశీలకుడు వినోద్ పంచనామా నిర్వహిస్తుండగా సమాచారం అందుకున్న పౌరసరాఫరాల జిల్లా టాస్క్ ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్డీ ఎం. ప్రభాకర్, సిఐ లక్ష్మారెడ్డిలు పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పరిశీలించి ఆ బియ్యాన్ని జమ్మికుంటలోని ఎంఎల్‌ఎస్ కేంద్రానికి తరలించాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్‌ను ఆదేశించారు. పై నలుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తిరుమల రావు, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ ఆసిఫ్, రెవెన్యూ పరిశీలకుడు నాగరాజులు పాల్గొన్నారు.

## ఉచిత మగ్గం శిక్షణ కేంద్రం ప్రారంభం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలో నాబార్డు సహకారంతో ఐఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మగ్గం శిక్షణ కేంద్రాన్ని బుధవారం కొడిమ్యాల గ్రామ సర్పంచ్ ఏలేటి మమత-నరసింహారెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యాక్షులు పర్లపెల్లి ప్రసాద్,ఎంపిటిసి సభ్యురాలు జమ్మలపూరి రాజేశ్వరి,సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,నాబార్డు డిడిఎం మనోహర్‌రెడ్డి,సెర్ప్ అదనపు డిఆర్డీవో సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి ఉచిత మగ్గం శిక్షణను ఉపయోగించుకొని లబ్దిపొందాలని తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం ఉపాధి పొందాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన నాబార్డు డిడిఎం మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నాబార్డు ఆధ్వర్యంలో మరిన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టిఉచిత శిక్షణను 15 రోజుల కాలం పాటు అందిస్తామని అలాగే ఉచిత భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు శిక్షణ పూర్తయిన వెంటనే పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌తో పాటు 15 రోజులకు కలిపి 750 రూపాయల స్టయిఫండ్ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఉన్న సభ్యులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని అనంతరం వారు ఉపాధి పొందుటకు అవసరమైన ఆర్థిక చేయూతను అందించడానికి అవసరమైన రుణాలను మహిళా సంఘాల ద్వారా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మల్లేశం,వెంకటేష్,విజయభారతి,కొడిమ్యాల మండలం ఇంచార్జీ ఎపియం రాజు,సీసిలు పద్మ,శ్రీనివాస్,వీరకుమార్,స్వరూప,మండల సమాఖ్య అధ్యక్షురాలు గౌతమి,ఐఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజలింగం,ట్రైనర్ భువన,వివోఏలు నర్మద,రాణి,స్వప్న,అన్నపూర్ణ,శిక్షణ తీసుకుంటున్న మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్న కు శుభాకాంక్షలు తెలిపిన ఓదెల మండల నాయకులు



ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణ రావు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే స్వగృహం శివపల్లికి బయలుదేరి ఎమ్మెల్యే విజ్జన్నకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ.... నా గెలుపుకు మీరందరూ కలిసికట్టుగా కష్టపడి నన్ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు మీ అందరికి అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల మొండయ్య, బోడకుంటి రాజన్న, తీర్థాల రాజారం, తీర్థాల రాజన్న, అప్పని కుమారస్వామి, తీర్థాల వీరయ్య, గడిగొప్పుల సంతోష్, అల్లం సతీష్, రావల్లి రాజయ్య, మంద కుమారస్వామి, నాగవల్లి ఈశ్వర్, మినుగు సంతోష్, లక్సెట్టి రాజయ్య, కానుగంటి శంకరయ్య, రాములేని స్వామి, ఎంబాడి మల్లేశం, చెరుకు రాజు, గోపతి బిక్షపతి, బోడకుంటి నందయ్య, పిట్టల నర్సింగ్, గోలి చంద్రమౌళి, బోడకుంట రామచంద్రం, చెరుకు సదయ్య, దొమ్మటి సదానందం, రాచర్ల రమేష్, కొంద్ర లక్ష్మణ్, రాచర్ల కనకయ్య, రేగుల కనకయ్య, రాచర్ల ఓదెలు, రాచర్ల ప్రభాకర్, మడక గ్రామం నుండి మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, జిల్లా నాయకులు గోశిక రాజేశం, నోముల మాధవ రెడ్డి, ఇతర నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## కోరుట్లకు వచ్చిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

### ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

కోరుట్ల, ప్రభాతవార్త

శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ కోరుట్ల మొదటి సారి రాగా బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలుకగా, అర్చకులు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పలు శాఖల అధికారులు, నాయకులు ఎమ్మెల్యే కార్యాలయంకు చేరుకొని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, నాయకులు చీటి వెంకట్రావ్‌లతో పాటూ పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకాన్ని పునరుద్దరిస్తాం : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



రాయికల్, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ప్రజలకు శుద్ద జలం అందించేందుకు చేపట్టిన ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకానికి నిధులు కేటాయించి పునరుద్దరిస్తామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి పట్టణంలోని ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకాన్ని, రామాజీపేట్ గ్రామంలోని పంపుహౌజ్‌ను పరిశీలించారు. ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకం నిర్వాహణ పునరుద్దరణకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులు ఈఈ శేఖర్‌రెడ్డి, సతీష్, డీఈఈ రామరావు, జలేందర్, ఏఈ రాజశేఖర్, వాసింలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తలపెట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నీరు సరఫరా చేస్తామని అందించలేదన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సాగు, తాగునీరు, విద్యుత్ సరఫరాతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించినట్లు తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో 78టీఎంసీల నీరు నిల్వ ఉందని, రబీ పంట సాగుకు ఈ నెల 17నుండి ఏప్రిల్ 15వరకు నీటిని విడుదలతో పాటూ ఆరు లక్షల ఎకరాల పంటసాగుకు నీరు అందుతుందన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రవేశపెట్టిన పథకంలో ఆటో డ్రైవర్లకు నష్టం కలుగుతుందని, డ్రైవర్లు తమ దృష్టికి తీసుకువచ్చారని, ప్రభుత్వపరంగా ఆటో డ్రైవర్లను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు మ్యాకల రమేష్, రవీందర్‌రావు, కార్యదర్శి గుర్రం మహేందర్‌గౌడ్, నాయకులు మహిపాల్, రాజరెడ్డి, దివాకర్, నర్సయ్య, ప్రభాకర్, రవీందర్, సుధీర్, నరేష్, భూమయ్య, రాజగోపాల్, శ్రీకాంత్, షాకీర్, రాకేష్, అశోక్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## నా గెలుపు ప్రజలకే అంకితం : ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




కథలాపూర్, ప్రభాతవార్త

అహర్నిశలు కష్టపడి నన్ను వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకే ఎమ్మెల్యే పదవి అంకితమిస్తూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారి కథలాపూర్ మండలానికి విచ్చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు ధన్యవాదాలు తెలిపామన్నారు. తాను గెలిచి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 100రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలకు మాటిచ్చామన్నారు. మొదట మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ప్రారంభించామని ఒక్కొక్కటిగా అన్ని అమలు చేస్తామన్నారు. కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పెగ్గెర్ల గ్రామంలో మార్గం శ్రీను చేపట్టిన అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండ లాధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, ఎన్ఆర్ఐ సెల్ నాయకులు బైరి దేవియాదవ్, మల్లేశం, సత్యనారాయణ, అంజయ్య, శ్రీహరి, దేవారెడ్డి, వంశీ, ధనుంజయ్, గోరేమియా, పులిహరిప్రసాద్, లింగంగౌడ్, శశిరెడ్డి పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలంటూ వినతి

రాయికల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆటో, టాటా మ్యాజిక్, జీపు కార్మికులం స్వాగతిస్తున్నామని, తమ ఇబ్బందులను తీర్చాలని కోరుతూ తహశీల్దార్‌కు బుధవారం వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25సంవత్సరాల నుండి ఆటోలు నడుపుకుంటూ జీవన ఉపాధిని చేసుకుంటూ మా కుటుంబాన్ని, ఫైనాన్సులలో అప్పులు తీసుకొని మా కుటుంబాలు పోషించుకుంటూ స్కూల్ ఫీజులు, అద్దె కిరాయిలు కట్టుకుంటూ ఏ ఇబ్బంది లేకుండా కాలం గడుపుకుంటూ వస్తున్నామని, ఒకసారి పెనుతుఫానుగా మా ఆటో కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజులకే మాపై ఈ ఉచిత ప్రయాణం బతుకులను రోడ్డున పడేశాయన్నారు. ఈ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ఆటో సంక్షేమ సంఘ






## ఎమ్మెల్యేను కలిసిన ఓదెల ఆలయ సిబ్బంది

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ సిబ్బంది పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన చింతకుంట విజయ రమణ రావును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వచనం అందజేసి అలాగే ఆలయ చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధి కొరకై కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ... శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో బి. సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎం. కుమారస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు వీరభద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ రత్నాకర్ తో పాటు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓదెల మల్లన్న ఒగ్గు పూజారుల నూతన కమిటి



ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ఒగ్గు పూజారుల నూతన కమిటిని బుధవారం ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటి అధ్యక్షులుగా పిల్లి రవి, ఉపాధ్యక్షులుగా మొగిళి కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుంటి కొమురెల్లి, సభ్యులుగా మొగిళి, ఓదెలు, మొగిళి, మల్లేష్ లు ఎన్నికైనట్లు వెల్లడించారు.

## బహిరంగ మలవిసర్జన నిషేదించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

బహిరంగ మల విసర్జన నిషేధించాలని, పబ్లిక్ టాయిలెట్స్ ఉపయోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ అన్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా డిసెంబర్ 5 నుండి 25వ తేది వరకు క్లీన్ టాయిలెట్స్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణాలకు వెళ్లి దుకాణదారులకు రాఖీలు కట్టి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పైపులో చెత్త పేరుకుపోవడంతో నిలిచిన మురికి నీరు

**-ఇబ్బందులు పడుతున్న పరిసర ప్రాంత ప్రజలు**

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలకేంద్రంలోని చింతామణి చెరువు చుట్టూ గతంలో మురికి కాలువ నిర్మించగా,వాకింగ్ ట్రాక్‌కింద ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ పైపులో చెత్త పేరుకుపోవడంతో మురికి నీరు అంతా కాలువలలోనే నిలిచిపోయింది.దాంతో పరిసర ప్రాంత ప్రజలు మురుగు వాసనతో ఇబ్బం దులు పడుతు న్నారు. చింతామణి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయగా,లైబ్రరీ వెనుక వైపున ఉన్న స్థలంలో ట్రాక్ కింది నుండి మురికి కాలువను కలుపుతూ పైప్ లైన్ ఏర్పాటు చేశారు.కాగా కొన్ని నెలల నుండి మురికి కాలువ ద్వారా వచ్చే చెత్తా చెదారం పైప్‌లో పేరుకుపోవడంతో పైప్‌లైన్ మూసుకుపోయి మురికి నీరు కాలువలలోనే నిలిచిపోయింది.కొన్ని నెలల నుండి మురికి కాలువలో చెత్త నిలిచిపోవడంతో వర్షాలు కురిసిన సమయంలో మురికి కాలువ నిండిపోయి, మురుగునీరు ఎస్టీ వసతి గృహం వైపు వరకు వచ్చాయి.మురికి కాల్వలో ఉన్న చెత్తను వాకింగ్ ట్రాక్ పక్కనే పడేయడంతో సాయంత్రం వేళలో స్థానికులు చింతామణి చెరువు చుట్టూ వాకింగ్ చేస్తుండగా,చెత్త నుండి వచ్చే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.అలాగే ప్రతిరోజు విద్యార్థులు లైబ్రరీకి వెళ్తుండగా మురికి కాలువ నుండి వచ్చే దుర్వాసనతో అసౌకర్యానికి గురవుతున్నారు.దోమల తీవ్రత సైతం ఎక్కువగా ఉండడంతో జ్వరాల బారిన పడాల్సివస్తుందని ట్రాక్‌పై వాకింగ్ చేసే వారు ఆందోళన చెందుతున్నారు.అధికారులు,ప్రజాప్రతినిధులు,స్ప ందించి పైపులో పేరుకుపోయిన చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# మున్సిపల్ అధికారులపై ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

**జగిత్యాల కలెక్టర్‌కు 35వ వార్డు కౌన్సిలర్ అనుమల జయశ్రీ ఫిర్యాదు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల మున్సిపాలిటీలో అధికారుల పని తీరును గురించి కలెక్టర్‌కు ఎన్నిమార్లు పిర్యాదు చేసిన మార్పు రావడం లేదని జగిత్యాల మున్సిపల్ 35వ వార్డు కౌన్సిలర్ అనుమల జయశ్రీ పేర్కొ న్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకొని ప్రజల వద్దకు పాలన అనే ఉద్దేశ్యంతో 33 జిల్లాలను ఏర్పాటు చేసే మున్సిపల్‌కు సంబంధించిన సమస్యలు తొందరగా పరిష్కారం చేయాలని చట్టాన్ని సవరించి జిల్లా కలెక్ట ర్లకు పూర్తి బాధ్యతలను ఇస్తూ స్థానిక సంస్థలకు ప్రత్యేకంగా అదనపు కలెక్టర్లకు ఇవ్వడం జరిగింది.కాని ఒక మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అనునిత్యం ధరఖాస్తులు ఇస్తున్న ఒక్క దానికి సమాచారం ఇవ్వలేదని, అధికారులపైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.సిసి కెమెరాలు కనెక్షన్ సరిగ్గా లేవని, సానిటేషన్,టౌన్ ప్లానింగ్, తదితర వాటిలో అవినీతి జరుగుతుందని, సానిటేషన్ విభాగంలో మళ్ల తిరిగి డీజిల్‌లో అక్రమాలు, సానిటేషన్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలలో అక్రమాలు జరుగుతున్నాయని,దీనిపైన కూడ పూర్తిస్థాయి విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు.ప్రజలు చెల్లించే పన్నులతో నడుస్తున్న మున్సిపాలిటీ ప్రజల సమస్యలపైన స్పందించక వారి మౌలిక వసతుల కల్పనలో ఫెయిల్ అయినా కమీషనర్,ఆఫీస్‌కు రాకుండా ఇంటి వద్ద ఉండి జీతాలు తీసుకుంటున్న అధికారులు వీరందరిపై పూర్తిస్థాయి విచారణ జరిపి వెనువెంటనే వీరందరినీ తప్పుచేసిన అధికారులను సిడిఎంఎకు సరెండర్ చేసి కొత్త అధికారులను నియామకం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణ ప్రజలు అందరు కోరుకుంటు న్నారన్నారు.జనవరి 2020 నుండి మొన్నటి వరకు మీకు ఇచ్చిన ధరఖాస్తుల పైన నాకు సమాచారాన్ని,తీసుకున్న చర్యలపైన లిఖిత పూర్వకంగా సమాచారాన్ని ఇవ్వగలరని కలెక్టర్‌కు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు.

## కూచిపూడి నాట్య కళా రంగంలో విశిష్ట నాట్య కళారత్న జాతీయ పురస్కారం అందుకున్న బొమ్మకంటి అంజన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,ఒరిస్సా,కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన జాతీయ పురస్కారాలు విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన బొమ్మకంటి అంజన కూచిపూడి నాట్యకళ రంగంలో విశిష్ట నాణ్యకళా రత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకుంది.ఈ కార్యక్రమంలో తమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ శాఖ తెలుగు వెలుగు సాహితి వేదిక పాలోజు రాజకుమార్ చైర్మన్ తెలుగు వెలుగు సాహితి వేదిక కటకం రాజేంద్రప్రసాద్,న్యాయ సలహాదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొమ్మకంటి అంజనకు కళారత్న జాతీయ పురస్కారం రావడం పట్ల పలువురు ప్రముఖులు,గ్రామ ప్రజలు,కళాకారులు అభినందనలు తెలిపారు.



## ప్రచురణ ధృవీకరణ పత్రం అందుకున్న అట్ల శ్రీనివాస్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :






జర్నల్ ప్రచురణల అంతర్జాతీయ ప్రమాణం గల ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సీరియల్ సంఖ్య 2583-1895 ఉన్న కెరీర్ పాయింట్ ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ రీసెర్చ్ జూలై-సెప్టెంబర్ 2023 సంపుటి 3 సంచిక 2లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.భూపతి రజనీదేవి పర్యవేక్షణలో జిల్లాకు చెందిన అట్ల శ్రీనివాస్‌రెడ్డి పరిశోధన పత్రం ద రోల్ ఆఫ్ మూవీ ఇన్ రిఫ్లెక్షన్ ఆఫ్ మిర్రర్ ఆఫ్ పాలిటిక్స్ ప్రచురించబడిందని కెరీర్ పాయింట్ యూనివర్సిటి ఛాన్సలర్ ప్రమోద్ మహేశ్వరి,ఎడిటర్ ఇన్ ఛీఫ్ డా.ఆబిడ్ హుస్సేన్,ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ డా.అమిత్‌శర్మ,ప్రచురణ ధృవీకరణ పత్రంను అట్ల శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు.పరిశోధన రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వివిధ దేశాలకు చెందిన పరిశోధకులు సమర్పించిన పలు అంశాలను ఈ అంతర్జాతీయ జర్నల్ ప్రచురించింది.ఈ సందర్భంగా అట్ల శ్రీనివాస్‌రెడ్డిని పలువురు రిసెర్చ్ స్కాలర్‌లు అభినందించారు.ఈ పరిశోధన పత్రం లింక్ యందు కెరీర్ పాయింట్ ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ రీసెర్చ్ అందుబాటు ఉంచినట్లు అట్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

జగిత్యాల వార్త

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఆర్టీసి ఆర్డినరీ,ఎక్స్ప్రెజ్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం పట్ల కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాల మహిళా సంఘాల ఉద్యోగులు,సభ్యులు బుధవారం స్థానిక సెర్ప్ కార్యాలయ ఆవరణలో సిఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఆర్టీసి బస్సు నందు ఆర్టీనరీ,ఎక్స్ప్రెజ్‌లలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఉచిత బస్సు సౌకర్యం వలన డబ్బులు ఆదా అవుతాయని ఆర్టీసి బస్సులో ప్రయాణించడం ద్వారా భద్రత ఉంటుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళా సంఘాల ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విజయభారతి,సెర్ప్ సిసిలు పద్మ,స్వరూప,అకౌంటెంట్ సుకన్య ఆపరేటర్ మాధవి,మండల సమైఖ్య అధ్యక్షురాలు గౌతమి,మండలంలోని వివిధ గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ పునప్రతిష్టాపన మహోత్సవాలు బుధ వారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. విష్వక్సే నవిధివాసు దేవపు ణ్యాహవాచనవిధి,ఋత్విగ్వరణం,దీక్షస్వీకారం,మహాదీప స్థాపన, మృత్స ంగ్రహణం,అంకురరోపనం,అగ్నిమధనం,అగ్నిప్రతిష్ట,అగ్నిముఖం,క్షేత్ర పాలకమంట పారాధన,మూర్తి కుంభ స్థాపన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.జగన్నాథం విష్ణు వర్ధనాచార్యులు బృందం,ఆలయ అర్చకులు నాగరాజు,రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు,మహిళలు,నిర్మాణ కమిటీ,సభ్యులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసిలో చేరిన టిబిజికెఎస్ ముఖ్య నేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



టిబిజికెఎస్ ముఖ్య నాయ కునిగా కొనసాగిన ఎడవెల్లి రాజిరెడ్డి ఎఐటి యుసిలో చేరారు. ఎంఆ సిపిలో టిబిజి కెఎస్‌కు ఇన్‌ఛార్జి ఫిట్ సెక్రటరీగా వ్యవహ రించిన రాజిరెడ్డి అనం తరం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో గుర్తింపు కార్మిక సంఘం టిబిజికెఎస్‌కు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా కొనసాగుతున్నాడు. బుధవారం నాడు తన 40 మంది అనుచరులతో ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య సమక్షంలో ఆయన ఎఐటి యుసిలో చేరారు. ఈ కార్య క్రమంలో నాయ కులు మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం, మాదన మహేష్ తదితరులున్నారు.

# తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వంతో 'ప్రజాపాలన'



కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.శ్రీనివాస్

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణాలో 'ప్రజాపాలన' ప్రారంభమైందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పట్టణంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారాని 6 గ్యారంటీలను అమలు చేయడానికి రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంకు ఒక హెల్ప్ లైన్ పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వ ప్రతినిధిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతిపై, అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారులపై విచారణ జరుగుతుందన్నారు. వీలైతే పెండింగ్ బిల్లులు ఏవైతే ఉన్నాయో వాటిని ఆపివేయాలని కోరుట్ల నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలన్ని అభివృద్ధి కార్యక్రమాలన్నిటికి ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజా సమస్యలపై దృష్టి సారించి జువ్వాడి నర్సింగరావు నాయకత్వంలో కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, జిల్లా సేవదల్ అధ్యక్షుడు అందె మారుతి, పట్టణ కార్యదర్శి కంబ సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## చింతకుంటను ఆశీర్వదించిన వేద పండితులు



ఎలిగేడు,ప్రభాతవార్త : పెద్దపల్లి శాసనసభ్యుడిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన చింతకుంట విజయరమణారావును బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో నీ ఆయన స్వగృహములో పండితులు వేదమంత్రాలతో వేదమంత్రాలతో దీవించి శాలువాలతో సన్మానించారు. దేవాలయాల్లో తమకున్న సమస్యలను వివరించగా సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రితో మాట్లాడి పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ తెలంగాణ ధూప నేప అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిట్టూరి సతీష్ శర్మ జిల్లా అధ్యక్షుడు నవీన్ శర్మ,కాండూరి వాసు పర్వతగిరి గురుమూర్తి కాండూరి దామోదరచార్యులు శ్రీరంగం వెంకట చారి,వెంకటేశ్వరశర్మ,భాస్కర శర్మ,రమేష్ శర్మ,మహేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద గుండేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురుస్వామి వినోద్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూలాభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజనలతో, కీర్తనలతో మారుమ్రోగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష పరులు, భక్తులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి అధికారులు



ఎలిగేడు,ప్రభాతవార్త : జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళన చేయడంతో బుధవారం మండల స్పెషల్ ఆఫీసర్ తిరుపతిరావు ఎంపీడీవో శ్రీనివాసమూర్తిలు మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసకున్నారు. మధ్యాహ్న భోజనం కూరలు రుచిగా ఉండడం లేదని విద్యార్థులు అధికారులకు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. వారం రోజుల నుండి ప్రజాప్రతినిధులు నిర్వహిస్తున్న వారు నిర్లక్ష్యం చేయడంతో అధికారులు తనిఖీ చేసి విద్యార్థులతో సహపంతి భోజనం చేశారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వీరి వెంట ప్రదాని ఉపాధ్యాయుడు దేవేంద్రరావులతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## గుండెపోటు వ్యక్తి మృతి



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన జిలకర పోషం అనే వ్యవసాయ కూలీ నిత్యం కూలీ పనికి వెళ్తూ ఉండేవాడు,బుధవారం రోజున కిష్టంపేట గ్రామానికి వ్యవసాయ పనులు నిమిత్తం వెళ్లగా,పనిచేస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు,స్థానికులు తెలిపారు. గతంలో మృతుని భార్య కొమురమ్మ కూడా గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు రమేష్,బాలకృష్ణలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ శ్యామ్,గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వేములకుర్తిలో మారు మోగిన శరణు ఘోష



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం బుధవారం అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగింది. గుజ్జె గంగాధర్ గురు స్వామి ఇంట్లో అర్చకులు నారంభట్ల హరి ప్రసాద్ శర్మ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పడిపూజ, గణపతి, సుబ్రహ్మణ్యం, గంట, గౌరి, నవగ్రహ, శంకు, దివ్యపదునెట్టంబడి పూజలు చేసి అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించగా పూజకు హాజరైన స్వాముల అష్టోత్తర నామాలు శరణు ఘోషతో పరిసరాలు మారుమోగాయి. అనంతరం దివ్యపదునెట్టంబడి వెలిగించి పూజ నిర్వహించి నక్షత్ర హారతి ఇచ్చారు. స్వాముల భజన కీర్తనలతో వచ్చిన భక్తులు పులకరించిపోయారు. స్వామియే శరణం అయ్యప్ప - శరణం శరణం అయ్యప్ప - స్వామి శరణం అయ్యప్ప అంటూ స్వాములంతా వేటతుల్లి ఆడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల సుజిత్‌రావు, గురుస్వాములు ఎలిగేటి రమేష్, అంకతి భరత్‌కుమార్, చింత లవకుమార్, ఒడ్యాటి వేణు, శ్రీనివాస్, అలిశెట్టి రవి, మురళి, పుప్పాల రాజేష్, నలిమేల రవి, దెశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ బర్ల కొండయ్య సేవలు చిరస్మరణీయం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
వేములవాడ దేవస్థానం మాజీ డైరెక్టర్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, సివిల్ కాంట్రాక్టర్ దివంగత నేత బర్ల కొండయ్య సేవలు చిరస్మరణీయమని బిజెపి సీనియర్ నాయకుడు, ప్రముఖ వైద్యుడు చిట్నేని రఘు తెలిపారు. బుధవారం బర్ల కొండయ్య మృతి చెందగా పట్టణంలోని ఇంద్రనగర్‌లోని బర్ల కొండయ్య నివాసానికి వెళ్ళి కొండయ్య కుటుంబ సభ్యులను బిజెపి నాయకుడు చిట్నేని రఘు, పలువురు నాయకులు పరామర్శించారు. కొండయ్య మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. వేములవాడ దేవస్థానం మాజీ డైరెక్టర్, సివిల్ కాంట్రాక్టర్‌గా బర్ల కొండయ్య చేసిన సేవలను కొనియాడారు. రాజకీయాల్లో సైతం తనదైన శైలిలో రాణించి ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారాని తెలిపారు. ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మర్రి పోచయ్య, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, తదితరులున్నారు.

## రైతు కుటుంబానికి విద్యుత్ భీమా చెక్కులు అందించిన ఎమ్మెల్యే



ఎలిగేడు,ప్రభాతవార్త : ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన వీరమెస్త్రీ సంపత్ అనే రైతు తన పంట పొలంలో విద్యుత్ షాక్‌తో మరణించడంతో వారి సతీమణి స్వప్నకు విద్యుత్తు ప్రమాద భీమా ఐదు లక్షల చెక్కును బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మూల ప్రేమ్ సాగర్‌రెడ్డిలతో పాటు పలువురు ఉన్నారు.

## ఆటో, జీబు డ్రైవర్ల ఆందోళన

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
మెట్‌పల్లి నవయుగ తెలంగాణ డ్రైవర్స్ వెల్ఫేర్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన ఆటో, జీబు, టాక్సీ డ్రైవర్లు బుధవారం పట్టణంలోని బస్ డిపో వద్ద నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గుగ్లావత్ శివలాల్ మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా బస్సు రవాణా ఉచితం చేయడం వలన ఆటో, జీబు, టాక్సీ నడిపే మాకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం పునరాలోచించి డ్రైవర్లకు అండగా నిలవాలని కోరారు.ప్రతి ఒక్క డ్రైవర్‌ను పెన్షన్ అమలు చేయాలని ప్రతి వాహనంపై గ్రీన్ టాక్స్ ఎత్తివేయాలని, పరిమితి ఫిట్‌నెస్ అన్ని టాక్స్ చాలాన్లు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి రంగు సంపత్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యమ గణేష్, గడిసెల గంగాధర్, వెంకటరమణ, ఎండి హైమద్, కొడిచెర్ల శంకర్, ఎండి నవాబ్, లక్ష్మణ్, గంగాధర్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారిస్తా

**-నాయకున్ని కాదు మీ సేవకున్ని...**
**-ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

పెగడపల్లి - ప్రభాతవార్త :



నియోజవర్గంలో అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారిస్తానని, నాయకున్ని కాదు మీ సేవకున్ని అని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికై పెగడపల్లి మండలానికి వచ్చిన సందర్భంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆనంతరం పెగడపల్లి పద్మనాయక కళ్యాణమండపములో ఏర్పాటు చేసిన ప్రజా అభినంధన సభలో నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ మాటాడుతూ తన విజయం కోసం కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఆమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలను 100 రోజుల్లో ఆమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఆమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. మీ సమస్యలలో మీ కుటుంబ సభ్యునిగా సేవలు అందిస్తానన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, టిపిసిసి క్యాంపనింగ్ జాయింట్ కన్వీనర్ గజ్జెల స్వామి, నాయకులు అక్కినపెల్లి కుమార్, ఒరుగల శ్రీనివాస్, సర్పంచ్‌లు తాటిపర్తి శోభరాణి, ఇస్లావత్ తిరుపతి నాయక్, ఎంపిటీసీ సభ్యులు కడారి సుప్రియ తిరుపతి, సింగసాని విజయలక్ష్మీ స్వామి, పూసాల శోభ తిరుపతి, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శులు గోగూరి సతీష్ రెడ్డి, చాట్ల విజయ భాస్కర్, నాయకులు ప్రవీన్ కుమార్, చాట్ల ప్రశాంత్, కుంచె రాజేంధర్, ఐతరవేని కొమురయ్య, లింగంపెల్లి మహేష్, సత్యం, చెట్ల కిషన్, శ్రీరాం అంజయ్య, అమరేంధర్ రెడ్డి, రామ గౌడ్, వంశీధర్ రావు, శ్రీదర్ రావు, మల్యాల ఎల్లయ్య, కొత్తూరి విష్ణు, రమేశ్, రాజేశం గౌడ్, బొడ్డు రమేష్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, ఆడప తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**సర్వసభ్య సమావేశంలో**
**ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్**

పెగడపల్లి - ప్రభాతవార్త :





అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి అధికారులు ఆయా శాఖల వివరాలను పూర్తి సమాచారంతో రావాలని కోరారు. అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలని, మీము ప్రజాప్రతినిధులగా వ్యవహరించామని మీకు సేవకులుగా పని చేస్తామన్నారు. అధికారులు జవాబుధారిగా పని చేయాలని కోరారు. నియోజవర్గంలోని ఏడు మండలాలలో ఉన్న 129 గ్రామాలకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. పార్టీలకతీతంగా నిధుల మంజూరుకు కృషి చేస్తానని, ప్రతి గ్రామానికి త్రాగు నీరు అందేలా అధికారులు ప్రణాళికలతో రావాలన్నారు. సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు పక్క భవనం లేదని మంజూరు చేయాలని, బిబిరాజ్‌పల్లె నుండి పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు వేయాలని బతికపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణి కోరారు. మండలానికి 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఎల్లాపూర్ ఎంపిటిసీ సభ్యులు కొత్తపెల్లి రవీంధర్ కోరారు. గ్రామాలకు వచ్చే ఎన్ఎంలు దగ్గర షుగర్ పరీక్ష కిట్‌లు లేవని ల్యాగలమర్రి ఎంపిటీసీ సభ్యులు మందపెల్లి అంజయ్య సభ దృష్టికి తీసుకవచ్చారు. మిషన్ భగీరథ నీళ్ల రావటం లేదని ఆయా గ్రామాల సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకవచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నంచర్ల సింగల్‌విండొ అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, అధికారులు తహసీల్దార్ పారుఖ్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## లింగాపూర్ గ్రామ ఇంచార్జ్ సర్పంచ్‌గా హారిక

పెగడపల్లి - ప్రభాతవార్త :



లింగాపూర్ గ్రామ ఇంచార్జ్ సర్పంచ్‌గా ఉప్పు హారిక నియమితులయ్యారు. ఇంతవరకు సర్పంచ్‌గా ఉన్న ఈరెల్లి శంకర్ గత నెల 15న గుండెపోటుతో మృతి చెందాడు. ఉప సర్పంచ్‌గా ఉన్న హారికను లింగాపూర్ ఇంచార్జ్ సర్పంచ్‌గా జిల్లా పంచాయతీ అధికారులు నియమించారు. బుధవారం పంచాయతీ పాలకవర్గ, అధికారుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా సర్పంచ్‌గా నియమింపబడిన హారికను ఎంపిటీసీ సభ్యులు పూసాల శోభ తిరుపతి, ఎంపివో మహేంధర్, పాలకవర్గ సభ్యులు సన్మానించారు.

## కళాకారుల సమాఖ్య నూతన కమిటి ఎన్నిక

వీణవంక, ప్రభాత వార్త:

జిల్లా సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు వైయస్ శర్మ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు తాంద్ర శంకర్, మండల అధ్యక్షులు గడ్డం నారాయణతో పాటు ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షుడు బోళ్ళ కొమురవెళ్ళి అదేశానుసారం బుధవారం వీణవంక మండలం వల్భాపూర్ గ్రామ సంస్కృతి సంస్థల కళాకారుల సమాఖ్య నూతన కమిటి ఎన్నుకోబడింది. గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎంపిపి పల్లె రాజమల్లు, అధ్యక్షుడు నాంపల్లి కుమారస్వామి, ఉపాధ్యక్షులు మాషబత్తుల మల్లయ్య, న్యాలి సంపత్, ప్రధాన కార్యదర్శి ఎలుక దేవాల్ రెడ్డి, కార్యదర్శులు మారముల్ల సమ్మయ్య, కూన రాజు, సదానందంతో పాటు ప్రచార కార్యదర్శి న్యాలి సాంబయ్యలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని డివిజన్ అధ్యక్షులు శంకర్ తెలిపారు.



# రాజన్న సిరిసిల్ల వార్త



## గులాబి రంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన

రుదంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో జిల్లా ఏరువక కేంద్రం శాస్త్రవేత్తలు గులాబి రంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గులాబి రంగు పురుగు నివారణపై క్షేత్ర దినోత్సవంలో భాగంగా గులాబి రంగు పురుగు లక్షణాలు,నివారణపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందనారు. గులాబి రంగు పురుగు నివారకు వేసవిలో దుక్కులు చేయడం, పంట మార్పిడి, గ్రుడ్లు పువ్వలు నాశనం చేయాలన్నారు. పంటను 180 నుండి 200 రోజులు మించకుండా పంటను తీసివేయాలన్నారు. యూట్యూబ్ ఛానల్ ద్వారా గులాబి రంగు పురుగు నివారణతో పాటు వ్యవసాయ పద్దతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యకమంలో శాస్త్రవేత్తలు రాజేంద్రప్రసాద్, మధన్‌మోహన్, ఎంపీపీ గంగం స్వరూపరాణి, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, సర్పంచ్ దేగావత్ సరిత, నాయకులు గంగం మహేష్, దేగావత్ తిరుపతి, శ్యాంసుంధర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆది గెలుపుతో గ్రామంలో లడ్డు ప్రసాదం పంపిణీ

రుదంగి ప్రభాతవార్త :



అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపొందటంతో హర్షం వ్యక్తం చేస్తూ రుద్రంగి కాంగ్రెస్ నాయకులు గ్రామంలో బుధవారం ఇంటింటికి వెళ్లి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి ముద్దు బిడ్డా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను గెలిపించినందుకు రుద్రంగి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మండలంలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు తూం జలపతి, గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్, సర్పంచ్ తర్రె ప్రభలతమనోహర్, డీసీసీ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, ఇప్ప మహేష్, సూర యాదయ్య, వెంకటేష్, ధర్న మల్లేశం, పూదరి మహిపాల్, ఎర్రం అరవింద్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం

రామగిరి-ప్రభాతవార్త

ఆర్జీ3,ఏపీఏ ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో వివిధ విభాగాలలో ఉచిత వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకున్న మహిళా అభ్యర్థులకు సెంటినరి కాలని లోని సేవా భవనం నందు తేది 14-10-2023 రోజున ఉదయం 10:00 గంటలకు నిర్వహించనున్న ఉచిత వృత్తి శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభించబడునని రామగుండం-3 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవిందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మాజీ సిఎం కేసిఆర్‌ను పలకరించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు కిందపడి తొంటికి శస్త్రచికిత్స చేసుకుని, హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేతను బుధవారం హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆసుపత్రిలో ఆయనను పలకరించారు. కేసిఆర్ ఆరోగ్యం త్వరితగతిన బాగుపడాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి తెలిపారు. కేసిఆర్ ఆరోగ్యపరంగా త్వరగా కోలుకుంటున్నారని, రెండు నెలల్లో మన అందరిలో కలిసి యధావిధిగా కార్యక్రమాలలో పాల్గొంటారని కౌశిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు.

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన తుమ్మేటి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణ, బిసి శాఖ మంత్రిగా తొలిసారిగా కరీంనగర్ పట్టణానికి వచ్చిన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ సీనియర్ నేత, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మంత్రి ప్రభాకర్‌ను శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. పొన్నం ప్రభాకర్ రాజకీయంగా అపార అనుభవం ఉన్న నాయకుడని, ఆయన ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖలు మరింత బలోపేతం అవుతాయని సమ్మిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు.

# తెరపైకి మళ్లీ మంథని మేజర్ పంచాయితీ

**- గ్రామపంచాయితీలుగా గంగాపురి, శ్రీరాంనగర్**

**- పేదలకు ఉపాధిహామి పథకం వర్తింపు కోసం ప్రభుత్వ ఆలోచన**



**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటి తిరిగి మేజర్ గ్రామపంచాయతీగా మార్చేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. మంథని మున్సిపాలిటీ కావటంతో మున్సిపల్ పరిధిలోని దాదాపు 3వేల మంది వరకు ఉపాధిహామి పథకానికి అర్హత కోల్పోయారు తిరిగి ఉపాధిహామి పథకాన్ని వారికి అందుబాటులోకి తీసుకురావటంతో పాటు గంగాపురి, శ్రీరాంనగర్ లను గ్రామపంచాయతీలుగా మార్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. మంథని మేజర్ గ్రామపంచాయితీ నుండి మున్సిపాలిటీగా మారటంతో ఈ ప్రాంత ప్రజలకు అధికంగా పన్నుల భారం పడింది. అదేవిధంగా ఇంటినిర్మాణాలు చేసుకునే వారికి లక్షల్లో మున్సిపాలిటికి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంటిపన్నులు ఆకాశాన్ని అంటాయి. మున్సిపాలిటీలోని ప్రజలు ఎక్కువ మంది ఉపాధిహామి పథకం ద్వార ఉపాధిపొందుతూ వారి జీవనం సాగిస్తుంటారు. అలాంటిది మున్సిపాలిటిగా మారిన వెంటనే ఉపాధిహామి పథకం రద్దు కావటంతో చాలా మంది మహిళలు ఉపాధికోల్పోయారు. దీనితో గత కొద్ది కాలం నుండి మంథని మున్సిపాలిటిని తిరిగి మేజర్ గ్రామపంచాయితీగా మార్చాలనే డిమాండ్ మంథని ప్రజల నుండి వినవస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మారిన వెంటనే తిరిగి మళ్లీ మంథనిని మేజర్ గ్రామపంచాయితీగా మార్చాలని డిమాండ్ తెరపైకి వచ్చింది. అదేవిధంగా మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి, శ్రీరాంనగర్ ప్రాంతాలున ప్రత్యేక గ్రామపంచాయితీలుగా మార్చాలని అనేక రోజులనుండి ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో గంగాపురిని, శ్రీరాంనగర్‌ను గ్రామపంచాయితీలుగా చేస్తే మంథనిని తిరిగి మేజర్ గ్రామపంచాయితీగా మార్చే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వంలోని పెద్దలు ఈ దిశగా ఆలోచన చేయాలని మంథని ప్రాంత కోరుతున్నారు.

## సిఎంతో అసెంబ్లీ పరిసరాలను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కలిసి హైదరాబాద్‌లోని అసెంబ్లీ పరిసరాలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరిశీలించారు. అసెంబ్లీ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిఎంగా నియమితులైన రేవంత్ రెడ్డికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అభినందనలు తెలిపారు.

# ఆకట్టుకున్న 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ రిలే పోటీలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో మూడవ రోజు బుధవారం డిఎంఎస్, డిడిఎంఎస్, ఎడిఎంఎస్ న్యాయ నిర్ణేతల పర్యవేక్షణలో రెస్క్యూ రిలే పోటీలు ఆసక్తి కరంగా సాగాయి. కేరింతలు, చప్పట్లతో పోటీలో పాల్గొన్న రెస్క్యూ సభ్యులను ఉత్సాహపరిచారు. ఈ పోటీలను డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిఎంఎస్‌ఆర్‌ఎస్) అండ్ చీఫ్ జడ్జి దన్బాద్ శ్యామ్ మిశ్రా స్వయంగా పోటీల తీరు తెన్నులను గమనించారు. ఈ పోటీలలో ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడటం కోసం వారికి ఎదుయ్యే అవాంతరాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం ఈ ప్రాక్టీస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, టీం సభ్యులు తక్కువ సమయంలో టాస్క్‌ను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. 10 విధాలతో ఈ టాస్క్ పూర్తవుతుంది. ఈ టాస్క్‌ను పురుషులతో సమానంగా మహిళా టీం సభ్యులు కూడా పూర్తి చేశారు. కార్పొరేట్ సేఫ్టీ జిఎం గురవయ్య, ఏరియా జనరల్ మేనేజర్ ఎల్‌వి.సూర్యనారాయణ, రీజియన్ సేఫ్టీ జిఎం ఎస్.సాంబయ్య, జిఎం రెస్క్యూ ఎస్.వెంకటేశ్వర్లు పోటీల తీరు తెన్నులు గమనించారు. ఈ పోటీలను ఎస్‌ఓటూజిఎం అబ్దుల్ సలీం, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, రెస్క్యూ అధికారులు పర్యవేక్షించారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బుధవారం ఆయన నివాసంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప ముఖ్యమంత్రిగా నియమితులైన మల్లుభట్టి విక్రమార్కకు ఆయన శాలువా కప్పి, పూలబొకే అందజేసి, సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం అసెంబ్లీకి ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించారు.

# గత ప్రభుత్వంలో విద్యాసంస్థల నిర్వీర్యం

**- కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థ ప్రక్షాళన చేస్తాం - ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో విద్యాసంస్థలు నిర్వీర్యం అయ్యాయని నేడు విద్యాసంస్థలను ప్రక్షాళన చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి,శుభాకాంక్షలు తెలిపి వివిధ విద్యారంగ సమస్యల గురించి చర్చించిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు,మండల జిల్లా,రాష్ట్ర బాధ్యులు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో విద్యా వ్యవస్థను పూర్తిగా విస్మరించడం జరిగింది అని తెలుపుతూ,రాబోయే కాలంలో విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే చేపట్టే ఉన్నతి,తొలిమెట్టు లాంటి కార్యక్రమాలపై సమీక్ష చేసి విద్యావిధానంలో సమూల మార్పులు చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరణ జరగడానికి ప్రభుత్వం వీలయినంత త్వరలో ఒక కమిటీ వేస్తుందన్నారు.317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు తప్పకుండా న్యాయం జరిగే విధంగా, పాత 10 ఉమ్మడి జిల్లాలను 10 జోన్లుగా ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు. అలాగే ఉద్యోగి స్థానికతను తాము చదువుకున్న 1-7 తరగతులను ప్రామాణికంగా కాకుండా, 4-10 తరగతులను ప్రామాణికంగా తీసుకునే విధంగా ముఖ్యమంత్రికి ప్రాతినిధ్యం చేస్తామన్నారు. ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్‌ను నియమిస్తామని, మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన వాగ్దానం మేరకు వేతనాలు పెంచుతామన్నారు. అలాగే మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని అంశాలను ఉద్యోగ ఉపాధ్యాయులకు తప్పకుండా అమలు చేస్తామన్నారు.



## మిషన్ భగీరథ మేన్ పైపు లైన్ లికేజి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** డబ్బ గ్రామం నుండి వస్తున్న మేన్ పైపు లైన్ మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో గల హైవే ప్రక్క ఉన్న మిషన్ భగీరథ మేన్ పైపు లైన్ లికేజి కావడంతో నీరు వృధాగా పోతున్నాయి. దీనిని వెంటనే స్పందించి అధికారులు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



# న్యాయవాదులు, కక్షిదారుల కొరకు కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం, డిస్పెన్సరీ





### - జిల్లా జడ్జి బి.ప్రతిమ

**కరీంనగర్ ప్రభాతవార్త:** కోర్టుకు వివిధ కేసుల కొరకు హజరయ్యే న్యాయవాదులతో పాటు కక్షిదారుల కొరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం, డిస్పెన్సరీని ఏర్పాటు చేసినట్లు జిల్లా జడ్జి బి.ప్రతిమ తెలిపారు. బుధవారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం, డిస్పెన్సరీని జిల్లా కలెక్టర్, సిపిలతో కలిసి జిల్లా జడ్జి బి.ప్రతిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి బి.ప్రతిమ మాట్లాడుతూ.. జిల్లా కోర్టులో వివిధ కేసులలో హాజరయ్యే కక్ష దారులతో పాటు న్యాయవాదులు కోర్టు సిబ్బంది కొరకు కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కేంద్రంలో ఒక డ్యూటీ డాక్టర్ ఒక స్టాఫ్ నర్స్ ఉండనుండగా అత్యవసర చికిత్సతో పాటు దీనిలో 105 రకాల పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం ఫిజియోథెరపి డాక్టర్ కూడా అందుబాటులో ఉండనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, సిపి అభిషేక్ మహంతి, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, ఉప వైద్యాధికారి జువేరియా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, న్యాయమూర్తులు శ్రీవాణి, లక్ష్మీకుమారి, కుమార్ వివేక్, నీరజ, అరుణ, వెంకటేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రఘునందన్ రావు, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి నాగరాజు, కేవీ వేణుగోపాలరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వి.వెంకటేశ్వర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్, జూలూరు శ్రీరాములు, ఆరెల్లి రాములు, కోర్టు పలిపాలన అధికారి లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి డి.ప్రణవ్ తేజ, 8వ తరగతి చదువుతున్న పి.మధుహాసిని అండర్ 14 బాల, బాలికల విభాగములో ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల వరంగల్ జిల్లా తొర్రూరులో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రణవ్ తేజ, మధుహాసిని అత్యధిక ప్రతిభ కనబరచి కాంస్య పతకం సాధించింది. జాతీయ స్థాయి పోటీలలో డిసెంబర్ 14 నుండి 16 వరకు గుజరాత్ రాష్ట్రంలోని నందియాడ్‌లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన డి.ప్రణవ్ తేజ, పి.మధుహాసినిలను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావుతో పాటు డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు, పిఈటీ వేణు, రాజశేఖర్, సాగర్‌లు పాల్గొన్నారు.



# 46 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 46 మంది లబ్ధిదారులకు గాను రూ: 46,05,336 విలువ గల చెక్కులను ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో సర్పంచ్, ఎంపిటీసీ గార్ల చేతుల మీదుగా బుధవారం రోజున అందజేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో చెక్కులను ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇప్పటి వరకు ధరఖాస్తు చేసుకున్న కళ్యాణలక్ష్మి లబ్దిదారులందరికి చెక్కులు అందుతాయని, వచ్చిన చెక్కులను స్వంత బ్యాంకు ఖాతాలో వేసుకొని విత్‌డ్రాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, ఆర్ఐ పూదరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# మార్గశిర మాసం మొదటి రోజు త్రైత సిద్ధాంతం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక-జగిత్యాల పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత,అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను జగిత్యాల మండలంలోని పెరికిపెల్లి గ్రామంలో బుధవారం త్రైత సిద్ధాంత,ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ,ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.మార్గశిర మాసంలో శిరం అనగా తల అని మార్గం అనగా దారి అని,తలలోనికి దారి అనే విధానం ఉన్నది అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.దీపావళి పండుగ అర్థం ప్రకారం గురువు యొక్క జ్ఞానాన్ని పొందిన శిష్యుడు కార్తీకమాసంలో దీపపు వెలుగులో అనగా యోగ మార్గంలో ప్రయాణించిన శిష్యుడు ఇక్కడ మార్గశిర మాసంలో తలలోని ఆత్మవద్దకు చేరుటకు సులభంగా దారి ఏర్పడుతుంది అనేందుకు గుర్తుగా ఉంది.కాబట్టి మార్గశిర మాసంలో ఎంతో భక్తి ప్రపత్తులతో ఉండాలి.దైవభక్తితో గ్రంథ పఠనంతో జ్ఞానంలో ఉండాలని ప్రభోదించారు.మార్గంలో ప్రయాణిస్తే జీవుడు ఉత్తరాయణంలో మోక్షంనకు చేరగలడు.కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక-ప్రబోధ సేవా సమితి జగిత్యాల కమిటీ అధ్యక్షుడు,సభ్యులు విద్యాధర్, గోపాల్‌కిషన్, శివ,వేణుగోపాల్, రశ్మిత, తదితరులు జగిత్యాల హౌసింగ్ బోర్డు కాలనీలో ఇందూ(హిందూ) ధర్మ ప్రచారం నిర్వహించడం జరిగింది.



# కరీంనగర్ వార్త

## రవాణా శాఖ మంత్రిని కలిసిన రవాణా శాఖ అధికారులు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులై తొలిసారి కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన పొన్నం ప్రభాకర్‌ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రవాణా శాఖ తరపున ఘన స్వాగతం పలికిన డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్, పద్దెపల్లి, జగిత్యాల, రాజన్న, సిరిసిల్లా జిల్లాల రవాణా శాఖ అధికారులు రంగారావు, కొండల్ రావు, నాగలక్ష్మి, వంశీధర్, గౌస్ పాషా, మసూద్ అలీ, అల్లె శ్రీనివాస్, ఉమా మహేశ్వర్‌రావు, సిరాజుర్ రహ్మాన్, రవి కుమార్, భీం సింగ్, వెంకట రమణ, రంజిత్, కిశోర్ చంద్ర రెడ్డ, రజనీ దేవి, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తేజస్ విద్యార్థులు




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లో లయోలా కళాశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన క్రికెట్ సెలక్షన్‌లో కొత్తపల్లిలోని తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతికనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయ్యారని ఆ కళాశాల చైర్మన్ సీహెచ్.సతీష్‌రావ్ తెలిపారు. ఈ మేరకు కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎంపికైన విద్యార్థులు కే.శ్రీకార్, ఎన్.ఓం ప్రసాద్, ఎండీ.అలీమొద్దీన్, ఎం.సాయికిరణ్‌లను ఆయన అభినందించారు.

## రెనే హాస్పిటల్‌కి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** వరల్డ్ వైడ్ అచివర్స్, న్యూ ఢిల్లీ అనే స్వచంద సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ కేర్ అచ్ఛివర్స్ అవార్డ్సు 2023 కార్యక్రమంలో బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా రెనే హాస్పిటల్ ఎన్నికైనట్లు రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలోని శాంగ్రీ లా ఎరోస్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆ అవార్డును కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఎస్‌పి సింగ్ బాగే చేతుల మీదుగా రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి అందుకున్నాట్లు వెల్లడించారు. వరల్డ్ ఆచివర్స్ సంస్థ నిర్వహించే కార్యక్రమంలో ఈసారి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ విభాగంలో కరీంనగర్ రెనే హాస్పిటల్‌ను ఎంపిక చేసినందుకు నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఉన్నతమైన వైదన్య సేవలను అందించాలన్న మా లక్ష్యానికి ఇలాంటి అవార్డులు ఎంతో ప్రోత్సాహాన్ని కలుగజేస్తాయన్నారు. ఈ అవార్డు సాధించడంలో తోడ్పడిన రెనే హాస్పిటల్ సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# మండలంలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని ఎంపిపిఎస్ టాకీస్ ఏరియా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠములను బోధించారు. భారత మొదట ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అభిప్రాయపడినట్లు, భారతదేశంలో ప్రజాస్వామ్యం నిరాటకంగా కొనసాగాలంటే పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థులలో పరిపాలన అనుభవాలను అభివృద్ధి చెందాలని అభిప్రాయబడిన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులలో పరిపాలన నైపుణ్యాలు పెరిగి రేపటి భావి భారత పౌరులుగా భారతదేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములుగా అవుతారని ముఖ్య అధితిగా హజరైన జడ్పిహెచ్ఎస్ బాయ్స్ కమలాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎం. రాజ మల్లయ్య అభిప్రాయబడ్డారు. ఈ కార్యక్రమంలో మండల నోడల విద్యాధికారి శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడబ్ల్యాసి పవన్ కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఎంపిక చేసుకున్న గోల్స్‌ని సాధించాలని, దానికి తగట్టుగా ఉపాధ్యాయులు, విద్యార్థులను సంసిద్ధులుగా చేయాలని కోరారు. విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి తరగతి వారి సామర్థ్యాలు సాధించడానికి, ఉన్నత లక్ష్యాలు అందిపుచ్చుకోవాలని ఉపాధ్యాయులు, తోటి సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని సిబ్బందిని కొనియాడారు. మౌళిక వసతుల పట్ల విద్యార్థుల అకాడమిక్ స్టాండర్స్ పట్ల పై అధికారులు మా పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి డాక్టర్ నాగ వంశీ, ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తిరునహరి శ్రీనివాస్, ఎస్‌జిటి గూడూరు, ఎస్ ప్రకాష్ బాబు, రిసోర్స్ పర్సన్ ఎంపిపి ఎస్. కమలాపూర్, ఉపాధ్యాయులు జె. కాంతయ్య, సిహెచ్ మమత, సిఆర్‌పిలు సుభాష్, శ్రీనివాస్, ఎంఆర్‌సి సిబ్బంది స్వర్ణ, స్రవంతి, ఐఆర్‌పి రవి, పాఠశాల విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

# యువకుడి మిస్సింగ్.. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు.. కేసు నమోదు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్యాల గ్రామానికి చెందిన బొమ్మ ప్రశాంత్ అనే 30సంవత్సరాల యువకుడు మంగళవారం ఉదయం 10గంటల ప్రాంతంలో జమ్మికుంటకు వెళ్తున్నానని చెప్పి ఏ రాత్రి అయిన ఇంటికి తిరిగిరాకపోవడం, సెల్‌ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ రావడంతో తండ్రి తిరుపతి, కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురై అర్ధరాత్రి వరకు తిరిగారు. జమ్మికుంట, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లలో జరిగిన సంఘటనపై పోలీస్ అధికారులకు తెలియజేసినప్పటికి ఆ రాత్రి ఎలాంటి లభించకపోవడంతో బుధవారం ఉదయం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో తన కుమారుడు బొమ్మ ప్రశాంత్ కనిపించడంలేదని తండ్రి తిరుపతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.



పూర్తి వివరాల్లోకి వెళ్తే బొమ్మ ప్రశాంత్ కొంత కాలం క్రితం హన్మకొండ జిల్లా పర్కాల ఆక్సిస్ బ్యాంక్‌లో ఉద్యోగం చేసాడని, ఇటీవల ఆ ఉద్యోగం వదిలిపెట్టి వేరే ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రశాంత్‌కు మూడు సంవత్సరాల క్రితమే హుజురాబాద్ మండలం ఇప్పల్‌నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగిందని, రెండు నెలల క్రితమే వీరికి ఒక కుమారుడు జన్మిం చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఉద్యోగరిత్యా ఏం సంపాదన లేదన్న విషయంలో భార్యభర్తల మధ్య కొద్ది రోజులుగా మనస్పర్ధలు వచ్చినట్లు తెలియవచ్చింది. ఏదిఏమైనప్పటికి ప్రశాంత్ మూడు రోజులుగా కనిపించకపోవడంతో రెండు కుటుంబాలలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతున్నాయి.

# పాఠశాల స్థలాన్ని ఆట స్థలానికి కేటాయించాలని అధికారులకు వినతి పత్రం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ పంచాయతీ పరిధీలోని శాంతినగర్ కాలనీలో ప్రాథమిక పాఠశాల చాలా కాలం నుండి పిల్లలు లేక మూతపడింది. అట్టి పాఠశాల ఆవరణలో గత కొంత కాలంగా గ్రామపంచాయతీకి సంబంధించిన నర్సరిని నిర్వహిస్తున్నారు. కానీ మూతపడిన పాఠశాల ఆవరణలో శాంతినగర్ కాలనీ ఏరియాలోని పిల్లలు ఆడుకోవడానికి ఆటస్థలంగా వాడుకొనుటకు అనుమతించాలని మండల తహశీల్దార్ రజిని, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, ఎంపిడివో కల్పనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాంతి నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ మా గ్రామ పరిధీలోని ప్రాథమిక పాఠశాల చాలా సంవత్సరాలుగా పిల్లలు లేరని, మూతవేశారని, ఆ పాఠశాల ఆవరణలో మా గ్రామ సర్పంచ్ స్వంత స్థలంలో నిర్వహించిన నర్సరీని అక్కడ నుండి తొలగించి మా గ్రామంలోని ఇండ్ల మధ్యలో గల పాఠశాల ఆవరణలో నిర్వహి స్తున్నారు. ఈ స్థలంలో నర్సరీ నిర్వహించడం వలన రోజు చెట్లకు నీరు పట్టడం వలన ఆ ప్రాంతం అంతా తేమగా ఉంటుందన్నారు. ఈ క్రమంలో ఆ స్థలంలో పాములు, తేళ్ళు తిరుగుతున్నాయని, మా పిల్లలు అటు వైపుగా వెళ్ళడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ఊరు బయట నిర్వహించాల్సిన నర్సరిని మా ఇండ్ల మధ్యలో నిర్వహించడం వలన దీనిని తొలగించమని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ కి పంచాయతీ కార్యదర్శిలకు గత 2 సంవత్సరముల నుండి రెండు మార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికి వారు ఏ విధమైన చర్యలు తీసుకోకుండా నర్సరిని అలాగే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆ ప్రాంతంలో నర్సరిని తొలగించినచో ఆ స్థలాన్ని మా గ్రామ పిల్లలు ఆడుకొనుటకు ప్లే గ్రౌండ్ గా వినియోగిం చుకుంటామని, మేము మొరపెట్టుకున్నా కూడా మా మాటలు పట్టించుకోకుండా మమ్మల్నీ బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. అడ్డు వస్తే కేసులు పెడతామని సర్పంచ్, ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ కార్యదర్శి బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి మా ఇండ్ల మధ్యలో నిర్వహిస్తున్న నర్సరీ వలన మాకు మా పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున అట్టి నర్సరీని ఇది వరకు నిర్వహించిన స్థలంలోకి లేదా వేరే ఎక్కడైనా నిర్వహించేలా చర్యలు తీసుకుని పాఠశాల స్థలంలో మా పిల్లలు ఆడుకోవడానికి ఆ స్థలం కొరకు వదిలిపెట్టేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అక్కడ జరిగే ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయగలరని గ్రామస్థులు సాంబయ్య, మధు, రఫీ, సలీం, రమేష్, సారయ్య, కృష్ణ, స్వామి, రియాజ్ తో పాటు తదితరులు కోరారు.

# జమ్మికుంట మండల సాంస్కృతిక సంఘం మండల అధ్యక్షునిగా డాక్టర్ వేముల అశోక్

జమ్మికుంట, ప్రభాత వార్త:

సమాజంలో కలలను ప్రోత్సహించి కళాకారులను సమాజానికి అందించడమే తమ లక్ష్యమని కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు వైఎస్ శర్మ తెలిపారు. హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల సాంస్కృతిక కళాకారుల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ వేముల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా రంగు లింగయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మండల పరిధీలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించి వారి ప్రతిభను బట్టి కలను చూపించే అవకాశం ఇస్తున్నామని, దీన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ళ కొమురెల్లి, డైరెక్టర్ నర్సింగోజు, రవీంద్ర చారి, వీణవంక మండల గౌరవ అధ్యక్షుడు రామస్వామి, అధ్యక్షుడు గడ్డం నారాయణ, గోనెల సమ్మయ్య, దూలం సురేష్, శంకరపట్నం మండల అధ్యక్షులు పడాల సత్తన్న, వల్భాపూర్ గ్రామ గౌరవ అధ్యక్షులు రాజమౌళి గౌడ్, మాజీ సర్పంచ్ కొమురయ్య, నాంపల్లి కొమురయ్య పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## 1400కన్న ఎక్కువ ఓటర్లు ఉంటే.. ఆదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు.. తహసిల్దార్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:




రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు సజావుగా.. సకాలంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఒక పోలింగ్ కేంద్రంలో 1400కన్న ఎక్కువ ఓటర్లు ఉన్న పక్షంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమాలోచనలు చేసి, ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి కొత్త పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు గైకొనడం జరుగుతుందని తహసిల్దార్ కె విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓవర్ లిస్టు ప్రచురణ వివరాలపై కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, టిడిపి రాజకీయ పార్టీ నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. దీనికి సంబంధించిన ఎన్నికల నియమావళి, నిబంధనలను తహసిల్దార్ రాజకీయ పార్టీల నేతలకు వివరించడం జరిగింది. జిల్లా ఎన్నికల అధికారుల ఆధేశాల మేరకు సకాలంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి కొత్త వాటి ఏర్పాటుకు పై స్థాయికి నివేదికలు పంపవల్సి ఉన్నదని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వై శశిధర్, కె శ్రీనివాస్, సొల్లు బాబు, ఎస్కె ఫయాజ్‌లతో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## నర్సరీ పెంపకం పై శిక్షణ కార్యక్రమం

### డిఆర్‌డివో శ్రీనివాస్ కుమార్

కమలాపూర్, ప్రభాత వార్త:



మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామపంచాయతీ నర్సరీ యందు నర్సరీ పెంపకం, నిర్వాహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ యాదవ్, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి హజరైయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సరీ నిర్వహణపై ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఉపాధీ హామీ సిబ్బందికి, వన సేవకులకు, విత్తన సేకరణ, విత్తనాలు నాటే విధానం, బ్యాగులలో మట్టి నింపడం మొదలగు అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ప్రతి నర్సరీ నందు 85 శాతం పైగా మొక్కలు ఉండాలని, ఆ గ్రామ అవసరాలకు తగినటువంటి మొక్కల రకాలు మాత్రమే నర్సరీ నందు పెంచవలేనని, సంవత్సరంలో 365 రోజుల పాటు మొక్కలు అందుబాటులో ఉండాలని, గ్రామంలో నాటిన ప్లాంటేషన్ లలో ఏ మొక్కనైనా చనిపోతే వెంటనే నర్సరీ నుండి తీసివేసి కొత్త మొక్కను పెట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహయకులు, సాంకేతిక సహాయకులు, వన సేవకులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ రిలే పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో మూడవ రోజు బుధవారం డిఎంఎస్, డిడిఎంఎస్, ఎడిఎంఎస్ న్యాయ నిర్ణేతల పర్య వేక్షణలో రెస్క్యూ రిలే పోటీలు ఆసక్తి కరంగా సాగాయి. కేరింతలు, చప్పట్లతో పోటీలో పాల్గొ న్న రెస్క్యూ సభ్యులను ఉత్సా హపరిచారు. ఈ పోటీ లను డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిఎం ఎఆర్ఎస్) అండ్ చీఫ్ జడ్జి దన్బాద్ శ్యామ్ మిశ్రా స్వయంగా పోటీల తీరు తెన్నులను గమనిం చారు. ఈ పోటీలలో ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడటం కోసం వారికి ఎదుర్యే అవాంతరాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం ఈ ప్రాక్టీస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, టీం సభ్యులు తక్కువ సమయంలో టాస్క్‌ను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. 10 విధాలతో ఈ టాస్క్ పూర్తవుతుంది. ఈ టాస్క్‌ను పురుషులతో సమానంగా మహిళా టీం సభ్యులు కూడా పూర్తి చేశారు. కార్పొరేట్ సేఫ్టీ జిఎం గురవయ్య, ఏరియా జనరల్ మెనేజర్ ఎల్వి.సూర్యనారాయణ, రీజియన్ సేఫ్టీ జిఎం ఎస్.సాంబయ్య, జిఎం రెస్క్యూ ఎస్.వెంకటేశ్వర్లు పోటీల తీరు తెన్నులు గమనించారు. ఈ పోటీలను ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, రెస్క్యూ అధికారులు పర్యవేక్షించారు.



# పెద్దపల్లి వార్త

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ టి.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గత కొద్ది రోజుల క్రితం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన బోయపోతు వెంకటేశ్వర్ రావుకు మూడు రోజుల జైలు శిక్ష పడింది. బుధవారం అతన్ని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన వెంకటేశ్వర్ రావుకు మూడు రోజుల జైలు శిక్షను జడ్జి విధించారని సిఐ తెలిపారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేత పాతపల్లి ఎల్లయ్య యాదవ్


గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావును ఆయన స్వగృహంలో రామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావును ఆయన శాలువా కప్పి, బొకే అందజేసి సత్కరించి, అభినందనలు తెలిపారు. ఆయన వెంట నాయకులు సోమ ప్రశాంత్, లింగాల హరికృష్ణ ఉన్నారు.

## పారదర్శకంగా 52వ ఆలిండియా మైన్స్ రెస్క్యూ పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ దన్బాద్ వారి పర్యవే క్షణలో 52వ ఆలిండియా స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుం దని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిఎంఆర్ఎస్) అండ్ చీఫ్ జడ్జ్ శ్యామ్ మిశ్రా తెలిపారు. డిఎంఎస్, డిడిఎంఎస్, ఎడిఎంఎస్ (ఓహెచ్) న్యాయ నిర్ణేతల పర్యవేక్షణలో ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా 10 కోల్, 6 మెటల్ కంపెనీల నుంచి మొత్తం 25 జట్లు పాల్గొంటున్నాయని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోటీలు షెడ్యూల్ ప్రకారం జరిగే విధంగా పోటీలకు కావాల్సిన మెటిరీయల్ అందుబాటులో ఉంచుతూ భోజన, వసతి సౌకర్యాలపై సింగరేణి సంస్థ ప్రత్యేక శ్రద్ధతో తగు జాగ్రత్తలు తీసుకున్నదని వారు అన్నారు. పోటీల ప్రారంభం నుంచి జిడికె 7ఎల్ఇపి భూగర్భ గనిలో, మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో పోటీదారులు ఇబ్బందులు కలగకుండా సింగరేణి సంస్థ చాలా పడక్బందీగా ఏర్పాటు చేశారని, తాను స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రమాదాల సమయంలో అప్రమత్తత కోసం ఏటా దేశంలో ఒక సంస్థలో ఆల్ ఇండియా స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, హిందుస్థాన్ జింక్ సంస్థ నుంచి మైన్స్ రెస్క్యూ పోటీలలో మహిళా జట్టు పాల్గొంటుందని, 53వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి సంస్థ నుంచి ఒక మహిళా జట్టు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బుధవారం ఆయన నివాసంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప ముఖ్యమంత్రిగా నియమితులైన మల్లుభట్టి విక్రమార్కకు ఆయన శాలువా కప్పి, పూలబొకే అందజేసి, సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం అసెంబ్లీకి ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించారు.

## సిఎంతో అసెంబ్లీ పరిసరాలను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కలిసి హైదరాబాద్‌లోని అసెంబ్లీ పరిసరాలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరిశీలించారు. అసెంబ్లీ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిఎంగా నియమితులైన రేవంత్ రెడ్డికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అభినందనలు తెలిపారు.

## కార్మికుల హక్కుల కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఎఐటియుసిని గెలిపించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కార్మిక హక్కుల కోసం ప్రాణ త్యాగాలు చేసిన నాయకులున్న ఎఐటియుసిని గెలిపించాలని యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ కార్మికులను కోరారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి మైన్‌లో బ్రాంచి ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడి మహేందర్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం ఎందరో ఎఐటియుసి నాయకులు ప్రాణత్యాగాలు చేసి, ఎన్నో హక్కులు, లాభాల బోనస్,దేశంలో ఎక్కడా లేని విధంగా లాభాల్లో వాటా, క్యాడర్ స్కీమ్స్, ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్, పెన్షన్ తదితర హక్కులను సాధించారని అన్నారు. ఈ సందర్భంగా ఎఐటియుసి పోరాటాలకు ఆకర్షితులయ్యి 80 మంది కార్మికులు యూనియన్‌లో చేరగా, వారికి ఆయన యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియుసిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజారత్నం, జిగురు రవందర్, అన్నారావు, బి.సంపత్, బి.రాజు, భార్గవ్, అంజి, బుర్ర తిరుపతి, శ్యాంసన్, గంధం సాంబశివరావు, రవికుమార్, వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య తదితరులున్నారు.

## అయ్యప్ప ఆలయంలో మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకుడు

ధర్మపురి,ప్రభాతవార్త :

ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి ఎమ్మెల్యేగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గెలుపొందగా ధర్మపురికి చెందిన కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు ఉజ్జల లక్ష్మణ్ బుధవారం స్థానిక అయ్యప్ప దేవాలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నాడు.ఎన్నికల సమయంలో ఒజ్జల లక్ష్మణ్ కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా క్రియాశీలకంగా ప్రచారం నిర్వహిస్తూ,లక్ష్మణ్‌కుమార్ విజయం సాధిస్తే అయ్యప్ప దేవాలయంలో 108 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్నాడు.లక్ష్మణ్‌కుమార్ విజయం సాధించడంతో అయ్యప్ప స్వాములతో కలిసి మొక్కు తీర్చుకున్నాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు వేముల రాజేష్,ఆశెట్టి శ్రీనివాస్,గుడ్ల రవి,సీపతి సత్యనారాయణ,తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ నేతలు

రామడుగు ప్రభాతవార్త:



శాసనసభ్యుడిగా ఎన్నికైన మేడిపల్లి సత్యంను బుధవారం క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కాడే శంకర్, ఎంపిటిసి సభ్యులు జవ్వాజి హరీష్, గ్రామశాఖ అధ్యక్షులు కర్ణ శ్రీను, ఆసీఫ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జక్కుల బాబు, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజి అజయ్, నీలం లక్ష్మణ్, చంద్రయ్య, అనిల్, శేఖర్, మల్లేశం, సుధాకర్, విజయ్ గాదం మాణిక్యం, బిరెడ్డి సంతతోష్ రెడ్డి, శేఖర్, కాంతయ్య, సల్లవుద్దిన్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థిని జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన జి. సుదీష్ణ ఈనెల 3న తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో ఎల్బీ స్టేడియం హైద్రాబాద్ లో నిర్వహించిన జూనియర్ బాలికల పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి ఈనెల 16 నుండి 18 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు విద్యాసంస్థల చైర్మెన్ వి. నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శిగా నూనె సత్యం

రామడుగు ప్రభాతవార్త:



మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన నూనె సత్యంను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు నియమిస్తున్నట్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జక్కుల బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. తన నియమకానికి సహకరించిన వారందరికి నూనె సత్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, కాడే శంకర్, ఎంపిటిసి సభ్యులు జవ్వాజి హరీష్, ఆసీఫ్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజి అజయ్, గ్రామశాఖ అధ్యక్షులు కర్ణ శ్రీను, నీలం లక్ష్మణ్, చంద్రయ్య, అనిల్, శేఖర్, గాదం మాణిక్యం, బిరెడ్డి సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరవదిక సమ్మెలో పోస్టాఫీస్ సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త:

అపరిష్కృత సమస్యల సాదనకోసం అఖిలభారత నిరవదిక సమ్మెకు పిలుపునివ్వడంతో చొప్పదండిలోని గ్రామీణ తపాల ఉద్యోగులు నిరవదిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ మేరకు ఎన్‌ఎఫ్‌పిఇ చొప్పదండి సబ్ ఆఫీస్‌లో పనిచేస్తున్న 15 గ్రామీణ పోస్టాఫీస్ కార్యాలయాలు, సబ్ కార్యాలయాల జిడిఎస్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. 2016లో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమలేష్ చంద్ర కమిటి సిపారసులు అమలు చేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తపాల సేవలో బాగంగా ఉత్తరాల బట్వాడా నగదు డిపాజిట్లు ఆసరా పించన్లు ఐపిపి సేవలు నగదు విత్‌డ్రాలు తదితర సేవలు నిలిపివేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ సిబ్బంది దొంత లక్ష్మణ్, కొడూరి రాజశేఖర్, దామేర రోహిత్ రెడ్డి, బీమానాథుని సుధాకర్, మహేశ్వరచారి, రాజకుమార్, గాజుల సుదీష్ణ, లావణ్య, శైలజ, వంశీ, లవన్‌కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## పార్థివ దేహలకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పార్థీవ దేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చొప్పదండి పట్టణానికి చెందిన మాచర్ల హన్మంతు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన సందర్శించి బౌతిక గాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన తమ్మడి కొమురయ్య గుండెపోటుతో మరణించగా పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం వడ్లూరి గంగరాజు, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ జహీరొద్దిన్, సీపెల్లి గంగయ్య, చోటు, భూమయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు శ్రీప్రగతి విద్యార్థి ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆద్వర్యంలో నిర్వహించిన తైక్వాండో పోటీలలో అండర్ 25 కెజిఎస్ విభాగంలో శ్రీ ప్రగతి హై స్కూల్‌కి చెందిన ఆరవ తరగతి విద్యార్థి బొజ్జ ప్రణయ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ తెలిపారు. అనంతరం విద్యార్థిని బొజ్జ ప్రణయ్ తైక్వాండో మాస్టర్ సంతోష్‌ను పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ ఉ పాధ్యాయులు అభినందించారు.

చొప్పదండి వార్త

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర అయ్యప్ప ఆలయ అభివృద్ధికి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన ముల మణిశంకర్ రెడ్డి విరాళం అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటి చైర్మెన్ బొడిగె వెంకటేష్ గౌడ్‌కు 5016 రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు చేపూరి సత్యనారాయణ గౌడ్, ఉసికె రాజశేఖర్ రెడ్డి, పూసాల సతీష్, ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్ గౌడ్, మేడి మల్లేశం గౌడ్, మాచర్ల శ్రీనివాస్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నర్సరీ ప్రతిపాదన రద్దు చేయాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో వేణుగోపాల స్వామి గుడిముందు స్థలంలో నర్సరీ పెంచేందుకు ప్రతిపాదనలు అధికారులు చేశారని వాటిని తక్షణమే రద్దు చేయాలని ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ ముష్కె వెంకట్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు ఎంపిడిఒకు వినతి పత్రం అందజేశారు. వేణుగోపాల స్వామి ఆలయం ముందు ప్రతి సంవత్సరం గ్రామస్తులు స్వామి వారి కళ్యాణం, శ్రీరామనవమి, బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తుంటారని నర్సరీ ఆ ప్రదేశంలో ఏర్పాటు చేస్తే గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. తక్షణమే ఈ ప్రతిపాదనను రద్దు చేయాలని కోరారు.

## మంత్రి పొన్నం గద బహుకరించిన పద్మాకర్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర రోడ్డు రవాణ బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్ నగరంకు చేరుకోవడంతో కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిదానంలో పూజలు నిర్వహించిన గదను కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి బహుకరించారు. పొన్నం హయంలో రాష్ట్ర అభివృద్ధి సుసాద్యం అవుతుందని వారి ఆశాబావాన్ని వ్యక్తం చేశారు.



# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### – ఆటోలతో భారీ ర్యాలీ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలో ఆటో కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలంటూ మండల కేంద్రంలో బుధవారం ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. స్థానిక పెద్దమ్మ ఆలయం నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు, అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ఆటోలతో శాంతియుత ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎండిపిఓ నీర్ల రమాదేవి, తహశీల్దార్ గణేష్‌లకు వినతి పత్రం అందించి, ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ప్రవేశ పెట్టడం, మహిళల పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలని పేర్కొన్నారు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న 10 లక్షల మంది ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో 300 కుటుంబాలు ఆటో వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నామని, మహాలక్ష్మి పథకం అమలు కాక ముందు రోజుకు 500 రూపాయల ఆదాయంతో ఇంటికి వెళ్లామని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు 100, 50 రూపాయలతో ఇంటికి వెళ్తున్నామని చెప్పారు. తక్కువ ఆదాయంతో అప్పులు, ఫైనాన్స్ ఎలా తీర్చాలో కుటుంబాలను ఎలా పోషించుకోవాలని అర్థం కాని పరిస్థితి వచ్చిందని అన్నారు. కనీసం



కుటుంబానికి రెండు పూటలా భోజనం కూడా పెట్టలేని దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లను వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, లేని పక్షంలో రోడ్డున పడే ప్రమాదం ఉందని వెల్లడించారు. ప్రతి నెల కార్మికులకు జీవన భృతిగా 10వేలు ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు 5లక్షల వరకు జీవిత భీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రంలో ఆటో యూనియన్ పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకోలు చేపడుతామని హెచ్చరించారు. ఈ క్యాక్రమంలో మండల ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల సెస్ ఛైర్మన్ పరామర్శ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

టియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షుడు రాసమడుగు వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు సంతోష్ రావును సిరిసిల్ల సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు బుధవారం మండల కేంద్రంలో పరామర్శించారు. వెంకటేశ్వర్ రావు, సంతోష్ రావుల తండ్రి కిషన్ రావు గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సెస్‌లో 30 ఏళ్ల పని చేసిన కిషన్ రావు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. అంకిత భావంతో విధి నిర్వహణ నిర్వహిస్తూ గ్రామీణ ప్రజల మన్ననలు పొందారని అన్నారు. గతంలో తాను సెస్ ఛైర్మన్‌గా పని చేస్తున్న సమయంలో సమస్యలను ఎప్పటికప్పుడు తమ



దృష్టికి తీసుకు వచ్చి సత్వర పరిష్కారం కోసం పని చేస్తూ ఉండేవాడని రామారావు వెల్లడించారు. ఆయన వెంట ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రమణా రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు, మిరియాల్‌కార్ శ్రీనివాస్, నాయకులున్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మంగళవారం చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నాయకులు ఇందూరి మధు, దూది శ్రీనివాస్ రెడ్డి, సంతపురి బాలు, మల్యాల రాజశేఖర్, సంకోజీ హరీష్, దారం బాల్ రెడ్డిలు కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## రాజు కుటుంబానికి రూ.15వేల ఆర్థిక సాయం అందజేసిన సంజయ్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన గొట్టిపడత రాజు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం సౌదీ అరేబియాకు వెళ్ళగా అక్కడ ఆనారోగ్యం బారిన పడి ఇండియాకు రావడానికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కనికరపు సంజయ్ రూ.10వేలు అలాగే వెంపల్లి గ్రామానికి చెందిన మాచర్ల ప్రభాకర్ రూ.5వేలను ఆర్థిక సాయంగా సంజయ్ తల్లి కనికరపు గంగు–గణేష్ చేతులమీదుగా బుధవారం రాజు కుటుంబానికి అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ యువత, పెద్దలు దుబారాగా ఎంతో డబ్బులు ఖర్చు చేస్తున్నారాని అలా కాకుండా మీ వంతు సాయంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. అనంతరం పెరుమాండ్ల రాజేంధర్ రూ.1000, రాజేంధర్ రూ.1000, అలాల పరంధాం రూ.1000లను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంధర్, సత్యం, బండి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనులు కెసిఆర్‌తోనే సాధ్యం

### –ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :




మిషన్ భగీరథ లాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు కెసిఆర్‌తోనే సుసాధ్యమవుతాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మండలంలోని డబ్బా గ్రామ శివారులోని మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే బుధవారం సందర్శించి వాటర్ గ్రీడ్ ఆధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు వాటర్ గ్రీడ్ ద్వారా ఎక్కడెక్కడికి వాటర్ సరఫరా జరుగుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటర్ గ్రిడ్ ప్లాంట్‌ను ఆయన పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి నీరు వచ్చేలా కృషి చేశారాని తెలిపారు. గ్రామల్లో ఏర్పడుతున్న చిన్న చన్ని సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆధికారులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కంఠం భారతి రమేష్, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, నాయకులు నేమూరి సత్యనారాయణ, కంఠం రమేష్, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, దేశెట్టి జీవన్, ఆరెళ్ళ రాజగౌడ్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మనోహర్ రెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఉప సర్పంచ్ కొండ బాలకృష్ణ గౌడ్, గడ్డం ముకుంద రెడ్డిలు గుండెపోటుతో మరణించగా, బాధిత కుటుంబాలను మంగళవారం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి సానుభూతి తెలిపారు. మనోహర్ రెడ్డి వెంట సర్పంచ్ న్యాత విజయ జార్జ్, ఉప సర్పంచ్ కాసారపు గంగాధర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ లక్ష్మణ్ గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి స్వామి, నాయకులు గంగ నర్సయ్య, ఉపేందర్ రెడ్డి, బాలరాజు, గణేష్, రవి, చింతలపల్లి మునీందర్ రెడ్డి, దేవయ్య, ప్రవీణ్ తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబాలకు బ్లాంకెట్స్ పంపిణీ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని చిప్పలపల్లిలో నిరుపేద కుటుంబాలకు చిట్నేని మాధవి వెంకటేశ్వర రావు ట్రస్ట్ ద్వారా బుధవారం బ్లాంకెట్లను వితరణ చేశారు. ట్రస్ట్ ఛైర్మన్ విద్యా సాగర్ 20 మంది కుటుంబాలకు బ్లాంకెట్స్ అందజేయగా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొమ్మెట రాజమల్లు ఆ బ్లాకెంట్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతోపాటు నిరుపేద యువతీ వివాహాలకు పుస్తె, మట్టెలు, నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ చేస్తూ ట్రస్ట్ అండగా నిలుస్తుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంచర్ల రాజలింగం గౌడ్, చందన రాజయ్య, నర్సయ్య, అంజయ్య, కొమ్మటి శ్రీనివాస్, జెల్ల కిషన్, అమర్, స్వామి, మద్దికుంట పోచయ్య, దేవయ్య తదితరులున్నారు. ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట వార్డు సభ్యులు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ నాయకుడి మృతి

### –నివాళులర్పించిన ఎమ్మెల్యే



**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**మెట్‌పల్లి పట్టణ బిఆర్ఎస్ నాయకుడు బర్ల కొండయ్య బుధవారం ఆనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బర్ల కొండయ్య మృతదేహాన్ని ఎమ్మెల్యే కలకుంట్ల సంజయ్ సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ బర్ల కొండయ్య మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అలవెన్స్‌లపై ఇన్‌కంట్యాక్స్ కార్మికులు తిరిగి రియంబర్స్‌మెంట్ చేయిస్తాం

## సిఐటియు అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో గుర్తింపు సంఘంగా సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపిస్తే అలవెన్స్‌లపై ఇన్‌కంట్యాక్స్ కార్మికులు తిరిగి రియంబర్స్‌మెంట్ చేయిస్తామని యూనిన్ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై ఆరేపల్లి రాజమౌళి అధ్యక్షతన బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అలవెన్సులపై ఇన్‌కంట్యాక్స్ రియంబర్స్‌మెంట్ సంవత్సరానికి ప్రతి కార్మికునికి 30 నుంచి 60వేల రూపాయల వరు ప్రతి సంవత్సరం చెల్లించడం కోసం చర్యలు తీసుకుంటామని, యాజమాన్యాన్ని ఒప్పించి, ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మేదరి సారయ్య, మండే శ్రీనివాస్, జెల్ల గజేంద్ర, ఆరెపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, ఎస్‌.కె.గౌస్, బొగ్గారం శ్రీనివాస రావు, జె.మల్లేష్, రవితేజ,



సిహెచ్.దేవేందర్, సాయి కృష్ణ, 20 మంది కార్యకర్తలు, ప్రజానాట్య మండలి కళాకారులున్నారు

# పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పరిష్కరించాలి

## సర్వసభ్య సమావేశంలో ఎంపిపి శరత్ రావు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న పనులను ప్రజాప్రతినిధులతో కలిసి సత్వరమే పూర్తి చేయాలని మండల సర్వసభ సమావేశంలో ఎంపిపి జనగామ శరత్ రావు అధికారులకు సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జనగామ శరత్ రావు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆయా శాఖల అధికారులు పాల్గొనగా, సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ఈ సందర్భంగా తేర్లుమద్ది గ్రామంలో మిషన్ భగీరథ పనులు చేపట్టి ఏళ్ల గడుస్తున్న బిల్లులు రాలేదా అని గ్రామ సర్పంచ్ కిషన్ రావు సభలో లేవనెత్తారు. అలాగే ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారుల దృష్టికి పలు సార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని, అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వద్దని ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ సభ దృష్టికి తీసుకు వచ్చారు. పోతుగల్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్లకు మిషన్ భగీరథ నీరు అందించాలని గ్రామ సర్పంచ్ తన్నీరు గౌతం రావు సభలో కోరారు. అనంతరం సర్పంచ్ పదవీ కాలం డిసెంబర్ 31న పూర్తవుతున్న సందర్భంగా ఎంపిపి జనగామ శరత్ రావు అన్ని గ్రామాల సర్పంచ్‌లను శాలువాతో సత్కరించి మేమెంటో అందించారు. పదవీ కాలం పూర్తి కాబోతున్న




సందర్భంగా మేమెంటో అందించారు. పదవీ కాలం పూర్తి కాబోతున్న సందర్భంగా మండలంలోని గ్రామాలలో పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేసి అభివృద్ధిలో మండలాన్ని జిల్లాలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అధ్యక్షుడు వెల్లడించారు. ఇప్పటి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మాజీ మంత్రి కెటిఆర్ సహాయ, సహకారాలతో అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లామని వెల్లడించారు. ఇందుకు సహకరించిన సర్పంచ్‌లకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కలకొండ కిషన్ రావు, ఎంపిడిఓ నీర్ల రమాదేవి, ఎంపిటిసిలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు తదితరులున్నారు.

# విద్యార్థులను ఉత్సాహ పరిచేందుకు లంచ్ అండ్ లెర్న్ కార్యక్రమం నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ పాఠశాలల్లో వారికి అందే విద్య, భోజన వసతులను పరిశీలించేందుకు లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమాన్ని రూపొందించామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని రంగంపల్లిలో తెలంగాణ మైనారిటీస్ బాలికల గురుకులంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి లైన్‌లో నిలబడి మధ్యాహ్న భోజనంను వడ్డించుకొని భోజనం చేశారు. గురుకులంలో చదువుతున్న విద్యార్థినుల ఆసక్తులు, ఆశయాల వివరాలు, వారికి ఇష్టమైన సబ్జెక్ట్, వారికి ఇష్టమైన క్రీడలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, వారిని ఉత్సాహ పరిచేందుకు లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం రూపొందించామని అన్నారు. విద్యార్థినీలు మనస్సు ప్రశాంతంగా ఉంచుకునేందుకు అవసరమైన మెడిటేషన్, యోగా చేయాలని,



మనసు ప్రశాంతంగా ఉండటం వలన మన ఆశయ సాధనకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించి, మనస్సు ఉల్లాసంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# డిసెంబర్ 15లోపు ఉత్తమ సేవా ప్రతిభ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

డిసెంబర్ 15లోపు వివిధ రంగాలలో ఉత్తమ సేవా ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు లేదా సంస్థలు అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు క్రిస్మస్ 2023 సంబురాలలో భాగంగా సామాజిక, విద్య, వైద్యం, సాహిత్యం, కళా, క్రీడా మొదలగు వివిధ రంగాలలో ఉత్తమ సేవ, ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన క్రైస్తవ వ్యక్తులను, సంస్థలను తెలంగాణ ప్రభుత్వం సత్కరిస్తుందని తెలిపారు. 30 సంవత్సరాలు పైబడిన వారి నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నామని, నామినేషన్ ఫారాలు మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ హైదరాబాద్‌లో గల కార్యాలయం నుంచి వ్యక్తిగతంగా కానీ, లేదా టిఎస్‌సిఎంఎఫ్‌సి.ఇన్ వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని పొందాలని, పూర్తి చేసిన నామినేషన్లను జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయంలో డిసెంబర్ 13 నుంచి 15లోపు సాయంత్రం 5గంటల వరకు సమర్పించాలని, మరిన్ని వివరాలకు 0878-222266, 040-23391067 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

## - సర్పంచ్ సముద్రాల రమేష్

ముత్తారం, ప్రభాతవార్త.



ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్ అన్నారు. బుధవారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సర్పంచ్ అనుమతి లేకుండా ఈనెల 8న ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలక వర్గం మీటింగ్‌ను ఏర్పాటు చేసి, కార్యక్రమాలు నిర్వహించారని, దీనిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ముత్తారం ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సర్పంచ్‌కు ఎలాంటి సమాచారం లేకుండా గ్రామ సభలు ఏర్పాటు చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సాగర్ రావు తమను అగౌరవ పరుస్తూ మానసికంగా వేధిస్తున్నారని, వారు ఇష్టానుసారంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 31వ వార్డు కౌన్సిలర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మున్సిపల్ 31వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ఫైడా రవి పద్మ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు నాయకత్వంలో పెద్దపల్లిప్రగతి పథంలో దూసుకుపోతుందని ఆకాంక్షిస్తూ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# డిక్షనరీల అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త.



వాసవి క్లబ్ కెసిజిఎఫ్ కపుల్స్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ బాలికల హైస్కూల్ పెద్దపల్లిలోని 8, 9, 10వ తరగతులలో ఇటీవల నిర్వహించిన పరీక్షలలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థినీలకు ఇంగ్లీష్ టూ తెలుగు డిక్షనరీలను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపిసి ఎల్లంకి శ్రీనివాస్, జెడ్‌సి కజ్జపు భగవాన్, ప్రెసిడెంట్ వంగల రవీందర్, కార్యదర్శి ముత్యాల శ్రీధర్, కోశాధికారి రేణికుంట భాస్కర్, గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎంటి అరుణ, పిఇటి విజయ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కెకె మహేందర్‌రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అధికారం కోల్పోయిన మీ మానసలో బీఆర్ఎస్ నాయకులు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ హెచ్చరించారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెకెపై బీఆర్ఎస్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో భర్తలు పెత్తనం చెలాయిస్తున్నారని కెకె మహేందర్‌రెడ్డి చేసిన మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించడం సరైందికాదన్నారు. దొరలు కొనసాగిస్తున్న పాలనపై విమర్శించారే తప్ప మహిళలపై కెకెకు మరే ఉద్దేశ్యం లేదన్నారు. మహిళలను గౌరవించే విధానంలో కెకె మహేందర్‌రెడ్డి ముందు వరసలో ఉంటారని అతన్ని విమర్శించిన వారు గ్రహించాలన్నారు. అధికారం కోల్పోయి మతిభ్రమించినట్లు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. గత ఎన్నికలలో 90వేల మెజార్టీతో గెలిచిన కెటిఆర్ ఇటీవల జరిగిన ఎన్నికలలో కేవలం 28 వేల ఓట్లకే పరిమితం కావడం దేనిని సూచిస్తుందో రాజకీయ పరిజ్ఞానం ఉన్న బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమాన్ని ప్రతీ గడప గడపకు తీసుకెళ్లిన ఘనత కెకె మహేందర్‌రెడ్డిది కాదాని ప్రశ్నించారు. 13 ప్యాకేజీ కింద ఉన్న మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ ప్రాజెక్టులు పూర్తయినప్పటికి తొమ్మిదవ ప్యాకేజీ కింద ఉన్న ఎగువ మానేరు పనులు ఎందుకు పూర్తి కాలేదో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను కొల్లగొట్టి, అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడుతూ బీఆర్ఎస్ నాయకులు చేసింది ఏమిలేదని ఆరోపించారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, నాయకులు ఎర్ర నర్సయ్య, గుర్రం రాజుగౌడ్, ఎడబోయిన ప్రభాకర్, మల్లయ్య, విఠల్‌గౌడ్, అంజాగౌడ్, గంగ రాజుగౌడ్, గణేష్, కుమార్, అర్మాన్, జంగం రాజు, నాంపల్లి, శంకర్, అస్లాం, అంజయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# అయ్యప్పస్వామి కృపతో అందరు సంతోషంగా ఉండాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



అయ్యప్పస్వామి కృపతో అందరు సంతోషంగా ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలో రాంరెడ్డి కాంప్లెక్సులో మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డితో కలిసి ఆయన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల నుండి తమ సోదరుడు అనిల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. అయ్యప్ప స్వామి కరుణతో అందరు సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# మన ఊరికి మన ఎమ్మెల్యే

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలోని దుర్గమ్మ వాడ, గాంధీ నగర్, పెద్దమ్మ వాడలో మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గడపగడపకు తిరిగి సమస్యలను అడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి విద్యుత్ సమస్యలను, డ్రైనేజి సమస్యల గురించి తెలుసుకోగా...విద్యుత్ అధికారులు వీధి లైట్లు పెట్టడం లేదని అలాగే డ్రైనేజి కాలువలను శుభ్రం చేయడం లేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధితాధికారులతో మాట్లాడి వెంటనే పారిశుద్ధ్య పనులు, విద్యుత్ సంబంధితా పనులను వెంటనే చేయాలని, ప్రజలిచ్చే డబ్బులతోనే అధికారులకు జీతాలు అందుతాయని అలాంటి ప్రజల పనులను నిర్లక్ష్యం చేస్తే బాగుండదని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎమ్మెల్యేగా తాను నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని తన మీద నమ్మకంతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా తన సేవలు అందిస్తానని తెలిపారు. ప్రజా సేవే నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట జట్పీటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ లింగస్వామి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు డీలర్ మల్లయ్య, మేకల సతీష్, రమేష్‌రెడ్డి, ఆదిరెడ్డి, శంకర్, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణంపై కాలనీవాసుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో జనవాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం చేపట్టడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని మూడు, నాల్గవ వార్డులకు చెందిన కాలనీవాసులు బుధవారం నిరసన వ్యక్తంచేశారు. సెల్ టవర్ నిర్మాణంతో రేడియేషన్ ప్రభావం పడి కాలనీలోని పిల్లలు, పెద్దలు అనారోగ్యపాలు అయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. టవర్ నిర్మాణం పనులు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొటయ్యగారి రాజేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్, కిషన్, చేపూరి ప్రభాకర్‌లతో పాటు పలువురు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా మీ వెన్నంటి ఉంటా

రాయికల్, ప్రభాతవార్త



ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా మీ వెన్నంటే ఉంటామని బీజేపీ జగిత్యాల నాయకురాలు బోగ శ్రావణి అన్నారు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే ఐటీ దాడుల్లో అత్యధిక నల్లధనం దొరికిన వ్యక్తి కాంగ్రెస్ దీరాజ్ సాహూ, రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు సాయం చేసింది ఈ వ్యక్తేనని సమాచారం ఉందన్నారు. వంద కోట్ల విలువైన డబ్బు, మద్యం పంచి గెలిచిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గెలిచి ఓడారని, కాంగ్రెస్ నుండి జీవన్‌రెడ్డి ఓడి గెలిచారన్నారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకున్నా 42వేల పైచిలుకు ప్రజలు నన్ను నమ్మి ఓటేశారన్నారు. రేచపల్లి, గుర్రాజ్‌పల్లికి బస్సు సౌకర్యం కల్పించారని, మండలంలోని ధర్మాజీపేట్, రామారావుపల్లె, రాజ్‌నగర్ తాండ, చెర్లకొండాపూర్ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారెంటీలలో భాగంగా ఒక గ్యారెంటీని ఒక పథకానే అమలు చేశారని, మిగితా గ్యారెంటీలను కూడా అమలు చేయాలన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి ఉన్నతమైన స్థానం ఉండాలని, జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు. రోబోయే ఎన్నిల్లో బీజేపీ నుండి ప్రతి స్థానంలో పోటీ చేసి గెలిపించేందుకు పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు వేణు, పట్టణాధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఆకుల మోహన్, రాజనాల మధు, నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని బాలిక అదృశ్యం

మంథని - ప్రభాతవార్త



మతిస్థితిమితం లేని బాలిక అదృశ్యమైనట్లు ఆమె తండ్రి ధనిశ్వర్‌సాగర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఒరిస్సా ప్రాంతానికి చెందిన తాము గోదావరిఖనిలో స్థిర పడ్డామని తానుతన భార్య కూలీపనులు చేసుకుంటూ ఇద్దరు కూతుళ్లు, కుమారున్ని పెంచుకుంటున్నామన్నారు. మతిస్థితిమితం లేని తన పెద్దకూతురు అహని సాగర్ ఈనెల 9వ తేదీ ఇంట్లో నుండి వెళ్లిపోయిందని ఎక్కడికి వెళ్లిందో తెలియటం లేదన్నారు. ఆరోజునుండి గోదావరిఖని, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో వెదుకుతున్నామని ఎక్కడా అచూకీ లభించలేదన్నారు. తన కూతురు అచూకి తెలిసిన వారు 9346068452 కు సమాచారం ఇవ్వాలని ఆయన వేడుకున్నాడు.

# సుందరగిరి పాఠశాలకు వాటర్ ప్యూరీ ఫైయర్ అందజేత

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అక్షర లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 30వేల రూపాయల విలువ గలిగిన వాటర్ ప్యూరీ ఫైయర్‌ను పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎడబోయిన రవీందర్ రెడ్డి విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా అందజేశారు. వీరు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందించాలనే ఉద్దేశ్యంతో వాటర్ ప్యూరీ ఫైయర్‌తో బాటు కంప్యూటర్ సీపీయూ కూడా బహుకరించడం జరిగిందన్నారు. తమ పాఠశాలకు ప్యూరీ ఫైయర్‌తో బాటు కంప్యూటర్ సీపీయూ కూడా అందజేసిన రవీందర్‌రెడ్డి గారికి ప్రధానోపాధ్యాయురాలు పావని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, విద్యా కమిటీ చైర్మన్ జీల సంపత్, ఉపాధ్యాయ బృందం, సీఆర్‌పీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంబానికి డీ కొని యువకుడు మృతి

తిమ్మాపూర్,ప్రభాతవార్త:

విద్యుత్ స్తంబాన్ని ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని అలుగునూర్ 8వ డివిజన్‌లో మంగళవారం రాత్రి జరిగింది.ఎల్ ఎం డీ ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ మధురనగర్ కు చెందిన శనిగరపు సాయి కుమార్,(16)చిలువేరు విజయ్ (19)ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై మంగళవారం రాత్రి నెల్లూరు నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్నారు అజాగ్రత్తగా ద్విచక్రవాహనం నడపడంతో అలుగునూర్ బ్రిడ్జి పై అదుపు తప్పిస్తంబానికి ఢీకొట్టాడు.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన,స్వల్ప గాయాలైన విజయ్‌ని స్థానికులు హస్పటల్‌కు తరలించారు.చికిత్స పొందుతూ సాయి మృతి చెందాడు.సాయి తండ్రి శనిగరపు బానేష్ దరఖాస్తూ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ యం డీ పోలసులు తెలిపారు.

# మంత్రి శ్రీధర్‌బాబును అభినందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును బుధవారం హైదరాబాద్‌లో మంథని పట్టణంలోని బోయినిపేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండా రాజు తన కుటుంబ సభ్యులతో కలసి అభినందించారు. శాసనసభలోని సిఎల్‌పి కార్యాలయం వద్ద మంత్రి శ్రీధర్‌బాబును కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. కాగా గుండా రాజు గతంలో శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే గా విజయం సాధించాలని కోరుతూ మంథని నుండి శబరి మలై వరకు పాదయాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే.



# ప్రజాస్వామ్య వ్యవస్థలో అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక కీలకఘట్టం

## - రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీదర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** ప్రజాసా వ్యమ్య వ్యవస్థలో అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక ప్రదాన ఘట్టమని ఈ ప్రక్రియ పూర్తి అయిన తరువాతనే అసెంబ్లీ వ్యవహారాలు ముందుకు సాగుతాయని రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభ సీ ్పకర్ ఎన్నిక కార్యక్రమంలో భాగంగా స్పీకర్ పదవికి నామినేషన్ వేయటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో పాటు శ్రీదర్‌బాబు అసెంబ్లీ లో నూతన స్పీకర్ గడ్డం ప్రసాదరావును కలసి నామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అసెంబ్లీ వ వ్యవహారాల్లో శాసనసభ నిర్వాహణ ప్రక్రియలో స్పీకర్ పాత్ర చాలా కీలకమన్నారు. స్పీకర్‌గా గడ్డం ప్రసాదరావు నామినేషన్ వేసిన సందర్భంగా ఆయనను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు శ్రీధర్‌బాబు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.



# గుర్తింపు సంఘం ఎన్నికల ఏర్పాట్లపై జీఎంల సమీక్ష

## సింగరేణి దినోత్సవ వేడుకలు

**రామగిరి-ప్రభాతవార్త:** ఈనెల 23న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలు, అలాగే 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల ఏర్పాట్లపై ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ రావు,ఏపీఏ జీఎం కె.వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో బుధవారం జీఎం కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ వివిధ గనుల విభాగాల్లో చేస్తున్నటువంటి పోలింగ్ బూతులలో కావలిసిన సౌకర్యాలను ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా సింగరేణి దినోత్సవ వేడుకలకు సంబంధించిన అదికారులు ఏర్పాట్లపై దృష్టి సాధించి వేడుకలు విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

# దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలు

మొదటి పేజీ తరువాయి..

బుధవారం కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసే వ్యక్తులు విజయాలను సాధిస్తే, ప్రతికూలతలను అదిగమిస్తూ అసమాన విజయాలను సాధించే దివ్యాంగులు ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని అన్నారు. దివ్యాంగుల తల్లి తండ్రుల కన్న టీచర్లు, గార్డియన్లు పిల్లలకు తోడుగా నిలిచి వారికి సకాలంలో సరైన ప్రోత్సహాన్ని అందిస్తు ముందుకు నడిపిస్తున్న వారందరిని కలెక్టర్ అభినందించారు. జిల్లా స్థాయి





ఆటల పోటీలలో పాల్గొన్న వారందరూ రాష్ట్ర స్థాయిలో కూడా అద్భుతమైన విజయాలను సాధించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. తదనంతరం అందులు ఆడే చెస్ పోటీలను వీక్షించి కలెక్టర్ వారి ఆటతీరును తన చరవాణిలో వీడియో తీసుకోవడంతో పాటు వారి ప్రతిభను అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. జిల్లా స్థాఇ దివ్యాంగుల ఆటల పోటీలలో శారీరక వైకల్య సమస్యలను అధిగమించి ఉత్సాహంగా పాల్గొంటున్న వారందరిని ఆయన అభినందించారు. వీరందరు జిల్లా స్థాయితో పాటు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో కూడా ప్రతిభను కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, క్రీడాభివృద్ధి అధికారి రాజవీర్, డిఆర్డిఓ శ్రీలత, దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, కమల, ఏసిడిపిఓలు సౌందర్య, అరవింద, దివ్యాంగుల సంఘాల బాధ్యులు జక్కం సంపత్, వెన్నం శ్రీనివాస్, కొత్తూరు స్వామి, ఐలి లింగమూర్తి, శ్రీవాణి, మంచాల రాజేందర్, కైరి అంజయ్య గౌడ్, జాపాల బిక్షపతి పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులలో చర్చ జరగాలి

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## - రాఘవాపూర్‌లోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులలో చర్చ జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న వెంకటేశ్వర్లు అనే రైతు పొలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. వెంకటేశ్వర్లు అనే రైతు తనకు ఉన్న 5 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నానని, ప్రభుత్వం నుంచి సబ్సిడీ కింద 21వేల రూపాయలు బ్యాంక్ ఖాతాల్లో జమా అయ్యాయని రైతు తెలిపారు. అనంతరం రాఘవాపూర్‌లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతులు ప్రత్నామ్నాయ పంటల సాగు దిశగా చర్చించి మంచి నిర్ణయం తీసుకోవాలని సూచించరు. ఆయిల్ ఫామ్ సాగుకు 213 రూపాయల విలువ గల మొక్కను ప్రభుత్వం 193 రూపాయల సబ్సిడీతో కేవలం 20 రూపాయలకు అందిస్తుందని, అంతేగాకుండా ప్రతి సంవత్సరం ఎకరానికి 4వేల 200 రూపాయల చొప్పన నాలుగు సంవత్సరాలకు 16వేల 800 రూపాయలు అంతర పంటకు సబ్సిడీ అందిచడం జరుగుతుందని తెలిపారు. డ్రిక్ 12.5 ఎకరాకు ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం, బిసిలకు 90, ఓసిలకు 5 ఎకరాల లోపు 90, 5 ఎకరాలు దాటిప 80శాతం డ్రిప్ సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాఘవాపూర్ గ్రామంలో నూతన సాగు పద్ధతులను అవలంబిస్తున్న మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు అనే రైతులను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ పిఎఫ్ఓల ఏర్పాటుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఆది రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, వ్యవసాయాధికారి అలివేణి, వ్యవసాయ విస్తరణ అధికారులు స్పందన, శిరీష, సువర్ణ, శ్వేత, కల్పన, ఫినోలెక్స్ కంపెనీ ప్రినిధులు, రైతు మల్లారెడ్డి, సంబంధిత అధికారులున్నారు.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : బుగ్గారం, గొల్లపల్లి
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364